RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 31 పేజీలు: 08 మంగళవారం 15 జులై 2025

## రేషన్ కార్డు.. పేదవాడి
# ఆత్మగౌరవం

ప్రజా గొంతుక డెస్క్ రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం.. గుర్తింపు.. ఆకలి తీర్చే ఆయుధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి  అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన భారత రాష్ట్ర సమితి నేతలకు రాలేదు. మా ప్రభుత్వం 3.10 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తే రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చాం. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నాం. ప్రతిపక్ష పార్టీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు గోదావరి నీళ్లు ఇవ్వలేదు.. ఇప్పుడు సీఎం వస్తే అడ్డుకుంటామంటున్నారు. గతంలో 3 రోజులు అవకాశమిస్తే తుంగతుర్తికి జలాలు తెస్తామన్నారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా దేవాదుల నుంచి నీళ్లు తేలేదు" అని రేవంత్ విమర్శించారు.



# చర్చకు సిద్ధమా?..
## సీఎం రేవంత్ సవాల్

ప్రజా గొంతుక డెస్క్ కేసీఆర్ రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలేశ్వరం అయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. '70 ఏళ్ల కిందట కాంగ్రెస్ పాలనలో కట్టిన మూసీ, నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎస్ఆర్ఎస్పీ, జూరాల ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో.. కేసీఆర్ పాలనలో కట్టిన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ఎలా ఉన్నాయో నాగార్జునసాగర్ కట్టపై చర్చిద్దామా?.. సుందిళ్ల వద్దకు పోదామా?.. చర్చకు సిద్ధమా?' అని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు.




## న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ

ప్రజా గొంతుక డెస్క్ నీటి వాటాలపై తేల్చుకునేందుకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హస్తినబాట పడుతున్నారు.. ఎల్లుండి మధ్యాహ్నం 2.30 గంటలకు ఢిల్లీలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎంల సమావేశం ఖరారైంది..విషయాన్ని కేంద్ర జలశక్తి శాఖ ఖరారు చేసింది.. ఢిల్లీ వేదికగా ఎల్లుండి మధ్యాహ్నం తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కాబోతున్నారు.. ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రి సమావేశాన్ని ఫిక్స్ చేసింది జలశక్తి శాఖ.. ఎల్లుండి మధ్యాహ్నం 2.30 గంటలకు జరగనున్న ఈ భేటీలో రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు, ప్రాజెక్టులపై చర్చించనున్నారు ముఖ్యమంత్రులు





## రష్యాకు ట్రంప్ వార్నింగ్

ప్రజా గొంతుక డెస్క్ రాబోయే 50 రోజుల్లో ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణకు వ్లాదిమిర్ పుతిన్ అంగీకరించకపోతే రష్యాపై "తీవ్రమైన సుంకాలు" విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం వార్నింగ్ ఇచ్చారు.శాంతిని కోరుకుంటున్నానని చెప్పి, వెంటనే ఉక్రెయిన్‌పై దాడుల్ని చేస్తుండటంతో రష్యాపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రష్యాపై ఉక్రెయిన్ యుద్ధంలో మద్దతు ఇవ్వడానికి అమెరికా నాటోకు పంపే ఆయుధాలలో పేట్రియాట్ క్షిపణి వ్యవస్థలు, బ్యాటరీలు ఉంటాయని కూడా ట్రంప్ అన్నారు.

## తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు కొలీజియం సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.ఇంతకు ముందు త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ పనిచేశారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది.




## కాంగ్రెస్ డైరెక్షన్లోనే కవిత యాక్షన్



ప్రజా గొంతుక డెస్క్ తనపై తెలంగాణ జాగృతి జరిపిన దాడిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా స్వాగతించలేదని.. కానీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ పెద్దలు ప్రెస్ మీట్ పెట్టి మరీ కవితకు అండగా నిలిచారని.. ఇంతకన్నా దరిద్రం ఇంకేం ఉంటుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న  ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీకి కల్వకుంట్ల కవితకు అనధికారిక ఒప్పందం నడుస్తుందని మల్లన్న ఆరోపించారు. ఇటీవల ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం జరిగినప్పుడే కవిత సైతం మంత్రిగా ప్రమాణం చేసే అవకాశం ఉండేదని.. ఇది నిజమో కాదో కాంగ్రెస్ పెద్దలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందని జోస్యం చెప్పారు

## నాణ్యమైన మద్యం విక్రయాలే జరగాలి

ప్రజా గొంతుక డెస్క్ పేదల జేబులు గుల్లయి.. ఆరోగ్యం దెబ్బతినకుండా నాణ్యతతో కూడిన మద్యం విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.సీఎం మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే రాష్ట్రంలో జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగకూడదని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నకిలీ బ్రాండ్ల విక్రయాలు రాష్ట్రంలో జరిగాయని, దీంతో ప్రజల ఆరోగ్యం పాడైందని చంద్రబాబు అన్నారు.



## ఉత్కంఠ పోరులో భారత్ ఓటమి

ప్రజా గొంతుక డెస్క్ లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్-భారత్ మధ్య జరిగిన మూడో టెస్టు మ్యాచ్ అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ఆఖరివరకు నువ్వానేనా అన్నట్లు సాగిన మ్యాచ్‌లో 22 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి పాలైంది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 15 జులై 2025



# ఖైరతాబాద్ అయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 14:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, బిజిలి పూర్, శివయ్య గూడెం తండా, చెన్నాపూర్, దేవమ్మ గూడెం తండా గల పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్, పెన్నులు, కంబాక్సులు అందజేసిన గోమారం గ్రామ నివాసి, కొండా వెంకటేశ్వర్లు, శ్రీ అయ్యప్ప సేవా సంఘం ఖైరతాబాద్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు శ్రీ కొండా వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో తన సొంత నిధులతో అందజేయడం జరిగింది. తాను మాట్లాడుతూ విద్యాధరణ మహాదానమని, అదేవిధంగా విద్యను ప్రోత్సహించడం, విద్యార్థులకు చేయూతని ఇవ్వడం తనకు గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అంతంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాన్ నాయక్ అనారోగ్యంతో మృతి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాను నాయక్ అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము, జాను నాయక్ అంతంపేట గ్రామానికి ఎనలేని సేవలు చేసినారని వారి సేవలను కొనియాడుతూ ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం జరిగిందని గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామనీ జగన్నాథం అన్నారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ జాను నాయక్ కుటుంబాన్ని ఓదారుస్తూ తన సొంత నిధుల నుండి పదివేల రూపాయల 10,000/ఆర్థిక సాయం చేసినారు .ఈ కార్యక్రమంలో వెల్మకన్నె గ్రామానికి చెందిన రావుల పర్వతాలు గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ అధ్యక్షులు, నామాపురం గ్రామ మాజీ సర్పంచ్ భీమనపల్లి రాములు ,అంతంపేట గ్రామ మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ ,మాజీ సర్పంచ్ శేఖర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దాసరి ఐలయ్య, చందు వెంకటేశం పాల్గొని పార్థివ దేహం పై పూలమాలలు వేసి వారి పవిత్రఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

మూటపెల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పిల్లలకు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మనేని ప్రశాంత్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు అలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పూదరి వేణు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తొగరి చిన్న, ఉపాధ్యక్షులు బెక్కెం రాకేష్, పాఠశాల చైర్మన్ పందిరి వనిత, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది...



# సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలంలోని

కుదాబక్షపల్లి గ్రామానికి చెందిన బొమ్మర గోని మనీషా గారికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వచ్చిన 44 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది.కార్యక్రమంలో కుదాబక్షపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఊరి పక్క జంగయ్య, పోతురాజు ఆంజనేయులు, మొహమ్మద్ జావిద్, బుర్కలి రాములు, మాదగొని లింగస్వామి, బట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికిభూమి పూజ

మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ) జులై 14::



జనగామ జిల్లా డీ.సీ.సీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపురం గ్రామం లో, అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేక మల్లేషం ఆధ్వర్యంలో సోమవారం రోజు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరు పేదల సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల కాలం టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఒక నిరుపేద కుటుంబానికి కూడ ఇల్లు ఇవ్వలేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం నిరు పేదల ఇంటి కలను నెరవెరుస్తుందని అన్నారు. అర్హులైనప్పటికి ఇండ్లు రాని నిరు పేద కుటుంబాలు ఆందోళన చెందవద్దని వారికి కూడ త్వరలో రెండవ విడతలో తప్పకుండా వస్తాయి అని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలు ప్రకటించిన విధంగా వాటిని అమలు చేసిందని, రైతుల కోసం రైతు భరోసా నిధులను విడుదల చేసిందని తెలిపారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకోజు శ్రీశైలం, ఏలూరి భాస్కర్, గండు లోకేష్, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి రజియా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న పై దాడి చేసినవారినివెంటనేఅరెస్ట్‌చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

శాసన మండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న మీద జరిగిని దాడిని మున్నూరుకాపు మధిర నియోజకవర్గం అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ తీవ్రంగా ఖండించారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన కార్యకర్తలు ఇలాంటి దాడులకు పాల్పడడం సమంజసం కాదు. ప్రజాస్వామ్యం లో ప్రతి ఒక్కరికి మాట్లాడే హక్కు వుంది వ్యక్తి స్వేచ్ఛను హరించడం పెద్ద నేరం తెలంగాణ సమాజం సిగ్గు పడేలా చేయడం మంచి పద్ధతి కాదు. గతం లో ఈరోజు దాడి చేసిన వారు ఎన్నోరకాలుగ మాట్లాడి మున్నూరు కాపు ముద్దుబిడ్డ బీసి నేత మల్లన్న మీద దాడి చేయడం మున్నూరు కాపులు తీవ్రంగా ఖండిస్తున్నాము. మన రాష్ట్రం లో ఈ సంస్కృతిని ప్రోతహించడం మంచిది కాదు.ఒక వేల మల్లన్న పొరపాటు మాట్లాడివుంటే చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సింది పోయి ఇలాంటి దుషర్యలకు దిగడం మంచి పద్ధతి కాదు ఈ దాడులు చేసినవారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి అని మున్నూరు కాపు మధిర మండల కార్యదర్శి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్రావు టౌన్ అధ్యక్షుడు నీలం వెంకటేశ్వరరావు టౌన్ కార్యదర్శి దేవిశెట్టి కృష్ణ ఎర్రుపాలెం మండలం అధ్యక్షులు కామిశెట్టి శ్రీను బోనకల్ మండల అధ్యక్షుడు రామిశెట్టి శ్రీనివాసరావు కార్యదర్శి ధర్మపురి వెంకటనారాయణ చింతకాని మండల అధ్యక్షుడు తిరుపతి అంజయ్య ముదిగొండ మండల అధ్యక్షుడు తిరుమల శెట్టి జానయ్య మరియు శ్రీపాలిశెట్టి వెంకట్రావు చెన్నం స్వామి ఇల్లూరి నవీన్ గుర్రం సురేష్ చలమల శ్రీనివాసరావు లంకెమల్ల నాగేశ్వరావు ఎడ్ల సాంబయ్య కంచర్ల రమణ ఈ సంఘటనను ఖండించి నిరసన తెలియచేసారు



# పేద ప్రజల సొంత ఇంటి కలని నిజం చేస్తున్నకాంగ్రెస్ ప్రభుత్వం

మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ) జులై14::

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జనగాం జిల్లా డి.సీ.సీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, మర్మాముల గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాక అధ్యక్షుడు ఆలేటి విష్ణు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి సోమవారం రోజు ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద ప్రజల సొంతింటి కలని సాకారం చేస్తున్నామని అన్నారు, ఇల్లు రానివారు ఆందోళన చెందవద్దని రెండవ విడతలో వారికి తప్పకుండా ఇండ్లు వస్తాయని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేస్తున్నారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ బీ.సీ సెల్ అధ్యక్షులు సుందరగిరి సత్యనారాయణ, మాజీ వైస్ ఎం.పీ.పీ పెద్దఊట్ల భూపతిరెడ్డి, మాజీ సర్పంచ్ వెల్ది గోపాల్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల భూపాల్ రెడ్డి, మరియు సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బత్తిని సిద్దులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందరాజమల్లయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీ కానుకుంట్ల రేణుక, గ్రామపంచాయతీ కారోబార్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు



# ఎరువుల పై ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల కి సరఫరా చేయాలి

జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండల కేంద్రం లో రైతు వేదిక లో మండల పరిధిలోని ఎరువుల డీలర్స్ కి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎరువుల సరఫరా పై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ,, రైతులకు ఎరువుల సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు రైతుల కి సరఫరా చేయాలి,డీలర్స్ రికార్డ్స్ ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలి, అని రైతులకు సరిపడ ఎరువుల నిల్వలు జిల్లా లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి భాస్కర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంధ్య, మండల ఎరువుల డీలర్స్ పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ఎంపీపీ పెద్దగౌని అశోక్ కుమార్ గౌడ్ 18 వ వర్ధంతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 14:




మెదక్ జిల్లా. శివంపేట మండల స్వర్గీయ మాజీ ఎంపీపీ, గూడూరు గ్రామ నివాసి జిన్నారం పెద్దగౌని అశోక్ కుమార్ గౌడ్ 18 వ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గూడూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివ కుమార్ గౌడ్ తన తమ్ముడు అయినటువంటి అశోక్ కుమార్ గౌడ్ పేరిట ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించి మండలంలోని పాఠశాలను మరవత్తులు చేయించి, విద్యార్థినీ విద్యార్థులకు స్వర్గీయ అశోక్ గౌడ్ ఎడ్యుకేషనల్ సొసైటీ తరఫున బ్యాక్స్, నోట్ బుక్స్, మరియు సామాజిక సేవా కార్యక్రమాలను అందజేస్తున్నారు. మండల అభివృద్ధికి అశోక్ గౌడ్ ఎంపీపీ గా పదవి కాలంలో ఉన్నప్పుడు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి మండల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ అశోక్ గౌడ్, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# నవ శకానికి నాందికి టింకరింగ్ ల్యాబ్స్ ఉపయోగకరం.

జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 14

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రమేన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే శాస్త్ర సాంకేతిక రంగాలవైపు మళ్లించడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ లు దోహదపడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే జిల్లాలో 25 పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేశారు అన్నారు. ప్రతి పాఠశాలకు 10 లక్షల రూపాయల విలువైన రోబోటిక్స్ తో పాటు అధునాతన ప్రయోగ పరికరాలను అందజేశారనీ అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ద్వారా సైన్స్,టెక్నాలజీ, గణితం ఇంజనీరింగ్ సంబంధించిన అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించవచ్చు అన్నారు. కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో రెండు సెంటర్లను ఏర్పాటు చేయగా ఈ కేంద్రంలో 12 పాఠశాలల సంబంధించిన 36 మంది ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణను ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో విద్యార్థులచే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోర్స్ కోఆర్డినేటర్ బాలచంద్రం రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ..

ఎంపీడీవో జి. తిరుపతి ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకంలో భాగంగా ఓదెల మండలంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి మేళ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి, తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11 గంటలకు మేళా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలోని పేద నిరుద్యోగ యువతీ యువకులకు కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఇంటర్వ్యూ స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు లాజిస్టిక్స్ కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇచ్చి శిక్షణానంతరము ప్రముఖ కార్పొరేట్ కంపెనీల యందు ఉద్యోగ అవకాశం కల్పించబడును శిక్షణ కాలంలో ఉచిత భోజనము మరియు వసతి యూనిఫామ్స్ స్కాలర్షిప్ మరియు కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్ నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు రాష్ట్ర ప్రభుత్వం చే ఎంప్లాయిమెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ సర్టిఫికెట్ ఇవ్వబడును. ఈ అవకాశాన్ని ఓదెల మండలంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సెలెక్ట్ అయిన క్యాండిడేట్స్ కి బస్ చార్జెస్ కూడా ఇవ్వబడుతుందని పూర్తి వివరాల కోసం ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ 9959915182 సంప్రదించాలని అన్నారు.

# వలిగొండలోఅదనంగాఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి...

సిపిఎం డిమాండ్ ఎంపీడీవో కు వినతి పత్రం అందజేత
వలిగొండ జులై 14 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ పట్టణంలో అనేకమంది నిరుపేదలు ఉన్నప్పటికీ కేవలం 64 మందికి మాత్రమే ఇండ్లు మంజూరు చేయడం వల్ల అనేకమంది పేదలు ఇండ్లు పొందలేకపోయారని ప్రభుత్వం అధికారులు వెంటనే వలిగొండ పట్టణంలో నిరుపేదల కోసం అదనంగా 200 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు సోమవారం రోజున స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరుపేదలైన లబ్ధిదారులతో స్థానిక ఎంపీడీవో జలంధర్ రెడ్డికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మండల కేంద్రంగా ఉండి పెద్ద జనాభా కలిగిన పట్టణంలో అనేకమంది పేదలకు ఇండ్లు మంజూరు కాలేదని కేవలం 64 ఇండ్లు కేటాయించడం వల్ల అనేకమంది లబ్ధిదారులుగా ఉన్నప్పటికీ వారికి ఇండ్లు మంజూరు కాకపోవడంతో వారు ఇండ్ల కోసం ఎదురుచూడడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, ఐద్వా పట్టణ కార్యదర్శి శీలం ఇందిర, సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, ధ్యానబోయిన యాదగిరి, షైనీ శోభ, మారగొని యాదమ్మ, మేడిగ శోభ,ఆదిమూలం లలిత, బిభాను బల్వీర్ సింగ్, మారగోని నాగమణి, కుక్కల నరసింహ, ధ్యానబోయిన సమ్మయ్య, చిలకమర్రి అనిత, తదితరులు పాల్గొన్నారు




# షైన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్వేత ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ సర్టిఫైడ్ స్పీకర్ గా ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో బోనకల్( రావినూతల) షైన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఏ శ్వేత పాల్గొన్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ సర్టిఫైడ్ స్పీకర్ గా ఏ శ్వేత ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ జీవన నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలు ఆత్మవిశ్వాసం వంటి అంశాలతో పాటు విద్యార్థుల్లో కెరియర్ గైడెన్స్ యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్ వయోజనులలో వృత్తి పరమైన మరియు వ్యక్తిగత సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. అవకాశం ఇచ్చినందుకు ఇంపాక్ట్ ఫౌండేషన్ కు నిపుణుడు గంగా నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# చౌటుప్పల్ లోబీసీ ధర్నా వాల్ పోస్టర్ విడుదల

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



15 తేదీన మంగళవారం నాడు హైదరాబాదులో ఇంద్ర పార్క్ దగ్గర మహాధర్నా బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను బిసి అన్ని రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు తాజా మాజీ బీసీ ప్రజాప్రతిని వార్డు సభ్యులు సింగల్ విండో డైరెక్ట్ సర్పంచులు ఎంపీటీసీలో జడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు జిల్లా పరిషత్ చైర్మన్లు ఎమ్మెల్యేలు ఎంపీలు విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ ఇవ్వడం ఏ విధంగానూ చట్టబద్ధత కల్పించినట్లు కాదు. బీసీలను మోసం చేయడానికి ఇది మరో రూపం మాత్రమే. పార్లమెంటు ద్వారా రాజ్యాంగ సవరణ చేయించి బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడమొక్కటే పరిష్కారంలి. ఆ ప్రయత్నం చేయకుండా ఏమి చేసినప్పటికీ బీసీ లను మోసగించడం తప్ప మరేం కాదు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాజకీయ డ్రామాలు పక్కనపెట్టి తమిళనాడు తరహాలో తక్షణమే అన్ని రాజకీయ పార్టీలతో కూడిన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని కలిసి రాజకీయంగా ఒత్తిడి చేస్తేనే సాధ్యమవుతుంది. అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నాగయ్య కొత్త పర్వతాలు యాదవ్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ చిన్నం బాలరాజు కురుమ సిద్ధగొని శ్రీనివాస్ మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ గంగదేవి రమేష్ బాబు ముదిరాజ్ చెవగొని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2, దేవేందర్ నగర్, బతుకమ్మ బండలో పర్యటించిన కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ లోని రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2, దేవేందర్ నగర్, బతుకమ్మ బండ కాలనీవాసుల విన్నపం మేరకు ఇబ్బందికరంగా ఉన్న రోడ్ల సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2 రోడ్ నెంబర్ 6,7,8,9 లో 84 లక్షలతో దేవేందర్ నగర్ లో ఎంఆర్వో ఆఫీస్ నుండి దేవేందర్ నగర్ చౌరస్తా వరకు 34 లక్షలతో, బతుకమ్మ బండ పలు బస్తిలలో 32 లక్షలతో, నూతన సిసి రోడ్లను మంజూరు చేయించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నూతన సిసి రోడ్లు మంజూరైన కాలనీలలో పర్యటించి ఆయా బస్తీలను పర్యవేక్షించారు.అనంతరం కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కారించి,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి,సాయి ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పుల్లమ్మ, జహంగీర్, మహేష్, ధర్మారావు, రమేష్, శ్రీనివాస్ రావు, మల్లేశ్, లోకనాథం, సురేష్, మహేష్, జగన్నాథం, లక్ష్మణ్ రావు, రఘుపతి, రాము, సతీష్, మన్మధరావు, అప్పన్న, శివప్పా, ఎల్లారెడ్డి, గౌలుసుల రమేష్, సంగయ్య, నరేందర్ రెడ్డి, యాదగిరి, ఏజాజ్, భాస్కర్, బురాన్, హనీఫా ఫాతిమా గార్లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు ఘనస్వాగతం పలికిన బిజెపి శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మరియు రూరల్ ఆధ్వర్యంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు రాష్ట్ర శాఖ అధ్యక్షులు అయిన సందర్భంగా తొలి పర్యటన లో భాగంగా నల్లగొండ జిల్లా కు వెళ్ళుచున్న సందర్భంగా చౌటుప్పల పట్టణంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ మరియు రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ రాష్ట్ర అధ్యక్షులకు వీర తిలకం దిద్ది ఘన స్వాగతం పలకడం జరిగింది. మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు గజమాలతో శాలువాతో సత్కరించడం జరిగింది అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన నేనున్నా అనే విధంగా హామీ ఇచ్చి. తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. భాజపా ప్రభుత్వం మాత్రమే తెలంగాణలో స్వర్ణ యుగం తెస్తుంది అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో అమలు కానీ హామీలు ఇచ్చి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసింది. కావున తదుపరి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేస్తుంది అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సివెల్ల మహేందర్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ దోనూరి వీరారెడ్డి పాశం భాస్కర్ దూడల భిక్షం గౌడ్ రమణ గోని శంకర్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు శాగ చంద్రశేఖర్ రెడ్డి రామనగోని దీపిక ముత్యాల భూపాల్ రెడ్డి బత్తుల జంగయ్య గౌడ్ రీక్కల సుధాకర్ రెడ్డి దిండు భాస్కర్ కాయితీ రమేష్ మునగాల తిరుపతిరెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ పబ్బు వంశీ ఉబ్బు బిక్షపతి కాసుల వెంకటేశం కడవేరు పాండు కడారి ఐలయ్య సంస్థాన్ నారాయణపురం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మునుగోడు అధ్యక్షులు పెంబల్లా జానయ్య యాదవ్ గట్టుప్పల్ అధ్యక్షులు రావుల ఎల్లప్ప యాస అశోక్ రెడ్డి బుడ్డ సురేష్ గోశిక నీరజ ఉప్పాగుల నాగరాజు ఊడుగు విజయలక్ష్మి పర్నేగాయత్రి పోలోజు గాయత్రి నూనె మాధవి రేవల్లి స్వప్న బర్మ నాగమణి తోకల సాయి పబ్బతి శేఖర్ వంగాల రమాకాంత్ జి వేణు సీనియర్ నాయకులు మున్సిపల్ మరియు రూరల్ వివిధ పదాధికారులు బూత్ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 15 జులై 2025

# లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న గుమ్మడి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు గుమ్మడి మధుసూదన్ రాజు ఆయన జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. లక్ష్మీ నరసింహస్వామి, దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన గుమ్మడి మధుసూదన్ రాజు ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఈసీ మెంబెర్ గా జీ.కర్ణాకర్ రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం హైదరాబాద్ ఒలంపిక్ భవనంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశం ఆధ్వర్యంలో ఆదివారం ఈసీ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఈసీ మెంబెర్ కర్ణాకర్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఆయన ఇంతకుముందు పెద్దపెల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. తన సేవలను గుర్తించి కబడ్డీ అసోసియేషన్ ఈసీ మెంబెర్ గా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. తన నియమానికి సహకరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మయ్య ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ మరియు అసోసియేషన్ సభ్యులు అందరు పీడీస్ పి ఈ టి సీనియర్ క్రీడాకారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.




# పేదోడి సొంత ఇంటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు

సూరం శెట్టి కిషోర్....ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సౌజన్యంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు మధిర మండలం రొంపిమల్ల గ్రామంలో శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు పాదయాత్రలో భట్టి విక్రమార్క ఇల్లు లేని కుటుంబాలను సందర్శించి వారికి ఇచ్చిన హామీలను భాగంగా పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరిస్తుండడం అనేది నిజంగా అభినందనీయం ఇది పండుగలాంటి వాతావరణం అని అభివర్ణించారుఈ కార్యక్రమంలో అధికారులు హౌసింగ్ ఏఈ అక్తర్ పంచాయతీ సెక్రెటరీ ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల కిరణ్ కుమార్ మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు రొంపిమల్ల గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ షేక్ మదార్ సాహెబ్ గూడూరు సత్యనారాయణ రెడ్డి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సంధ్య మృతి పై ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ చేయాలి

బొజ్జ బాలయ్య ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ గురుకుల హాస్టల్లో 5 తరగతి చదువుతున్న అమ్మాయి గద్వాల్ జిల్లా, వితలపురం గ్రామానికి చెందిన సంధ్య అనే అమ్మాయి స్కూల్ నాలుగు అంతస్తుల భవనం నుండి దుంకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ దుస్థితి చాలా బాధాకరమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల్ మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అందుకనే అక్కడ ఉన్నటువంటి సిబ్బంది నిర్లక్ష్యమా మరి తెలియదు, దీన్ని తక్షణమే ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ జరిపించాలి. అట్లాగే ఇట్లాంటి పున:వృత్తం కాకుండా చూడాలి, చనిపోయినా విద్యార్థికి న్యాయం జరిగేటట్లు చూడాలని డిమాండ్ చేస్తున్నాం ,హాస్టల్లో కనీస వసతులు లేకుండా అట్లాగే చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వల్ల అందులో ఉన్న విద్యార్థులు ఆడుకునే సమయంలో పాములు కూడా దాడి చేసే అవకాశం ఉన్నది. కావునా వెంటనే గోడను నిర్మించాలని అదేవిధంగా ఒక ఎమర్జెన్సీ ఒక వాహనాన్ని కూడా అందుబాటులో ఉంచాలనిఫ్ సుమారుగా 800 చిల్లర విద్యార్థులు చదువుకుంటున్నటువంటి హాస్టల్లో ఒక ఎమర్జెన్సీ వాహనం లేకపోవడం దురదుస్తాను, తక్షణమే ప్రభుత్వం స్పందించి హాస్టల్ కు సంబంధించిన కాంపౌండ్ వాల్ అట్లాగే ఒక ఎమర్జెన్సీ వాహనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ,లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంటుందని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



# ప్రస్తుత పరిస్థితిలో వరి లో ఉల్లికోడు రాగి గొట్టాలు రాకుండా చేపట్టే చర్యలు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఉల్లి కోడు తట్టుకోలేని రకాలను సాగు చేసినప్పుడు, వర్షాలు ఆలస్యం అయి, నాట్లు ఆలస్యమైనపుడు, గాలిలో తేమశాతం తక్కువగా ఉండి, వర్షాలు తక్కువగా కురిసినప్పుడు ఈ పురుగు ఉధృతి ఎక్కువ అవుతుంది. నారుమడిలో చ.మీ.కు ఒక ఉల్లికోడు సోకిన పిలక, పిలక దశలో 5 శాతం ఉల్లి గొట్టాలు లేదా దుబ్బుకి ఒక కోడు సోకిన పిలక గమనించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారుమడిలో మొలకెత్తిన 10-15 రోజులలో ఒక సెంటు నారుమడికి 160 గ్రా. కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు పలుచగా నారుకి నీరు పెట్టి చల్లి ఆ మడిలోనే ఇంకెటట్లు చేయాలి. నాట్లు ఆలస్యంగా వేసినప్పుడు, నాటిన 10-15 రోజులకు పలుచగా నీరు పెట్టి ఒక ఎకరానికి కార్బోపురాన్ గుళికలు 8-10 కిలోలు పొలంలో చల్లాలి . గుళికలు వేయలేని పరిస్థితులలో ఎకరానికి పిప్రొనిల్ 400 మి. లీ. లేదా కార్బో సల్ఫాన్ 400 మి. లీ. లేదా క్లోరిపైరిఫాస్ 500మి. లీ. మందులలో ఏదో ఒక మందును 200 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చేయాలి. రైతులు తప్పనిసరిగా పొటాష్ ఎరువులను దుక్కిలో వాడాలి నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులను సిఫార్స్ చేసిన వరకే వాడి, పైపాటుగా మిశ్రమ ఎరువులు వాడకుండా యూరియా నీ ఎక్కువగా వాడకుండా ద్రవరూప యూరియా,పొటాష్ ఎరువులను వాడవలెను. సుల్తానాబాద్ మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఎర్ర రాజు ఒక ప్రకటనలో తెలిపారు.





# నేడు జిల్లాకు మందకృష్ణ మాదిగ..

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు. ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల వికారాబాద్ జిల్లా నాయకులకు ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ నేడు వికారాబాద్ జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంచాలని,మరియు వృద్ధుల వితంతువుల పెన్షన్ 4వేలకి పెంచాలనే ఉద్యేశంతో ఆగస్టు 13న హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించనున్న వికలాంగుల సింహ గర్జన కార్యక్రమం విజయవంతం చేయటానికి నేడు వికారాబాద్ జిల్లాలో వికలాంగుల సన్నాహక సదస్సు నిర్వహించనున్నారని సూచించారు. స్థలం సత్య భారతి ఫంక్షన్ హాల్ వికారాబాద్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుంది. కావున పరిగి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల నుంచి ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగ సంఘాల ముఖ్య నాయకులు చొరవ తీసుకుని వికలాంగులను 15న జరుగు సన్నాహక సదస్సు తీసుకురాగలరని కోరినారు.

# జూలై 14న నల్గొండ జరిగే వికలాంగుల మహా గర్జనవిజయవంతం చేయండి మేతరి రాములు .

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం లో ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి మేతరి రాములు రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్ , వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు, చేనేత, గీత కార్మికులకు 6000 పెన్షన్ పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారం చేపట్టి 18 ,19 నెలలైనా కానీ ఇప్పటివరకు పెన్షన్ పెంచకపోవడంతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చలో నల్గొండ మహాగర్జనకు జులై 14న నల్గొండలో జరిగే మహాగర్జన సమితికి,లక్షలాది మందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రేపటినుండి ప్రభుత్వానికి వివిధ రూపాలతో నిరసనలు తెలుపుటకు ఎమ్మార్పీఎస్ ,ఎమ్మెస్ పి, అనుబంధ సంఘాలు జిల్లా కార్యవర్గ సమావేశాలు నిర్వహించి ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని వారుతెలిపారు . అదేవిధంగా జులై 14 నుండి 28 వరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జిల్లాల పర్యటన ఉంటాయని తెలిపారు .అప్పటి ప్రభుత్వ స్పందించకపోతే, ఇప్పుడున్న ప్రభుత్వంపై తాడోపేడో తెలుసుకోవడం కోసం జూలై 14న ,నల్గొండలో జరిగే వికలాంగుల మహాగర్జన సమావేశానికి లక్షలాది మంది వికలాంగులు, చేనేత కార్మికులు ,గీతా కార్మికులు ,పెన్షన్దారులు, వికలాంగుల మహాగర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేతరి రాములు బొంత నరసింహ గౌడ్, కల్లెట్ల లింగయ్య, కలెట్ల శంకరయ్య, పోలే కావేరి, ఎడ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.





# దళితుల పై దాడి చెసిన నిందితులను అరెస్టు చేయాలి.

జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు డిబిఎఫ్ వినతి పత్రం అందజేత. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూలై 14: మెదక్ జిల్లా. శివంపేట మండలం,బిజిలిపూర్ దళితుల పై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు బాధితులు విన్నవించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పి మహెందర్ ను కలిసి నిందితులను అరెస్టు చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్, జిల్లా నాయకులు చంద్రం, హ్యూమనిస్టు లక్ష్మణ్ లు మాట్లాడుతూ తొలి ఏకాదశి పండుగ రోజున దళిత యువకులు రాంచరణ్, సాయి వర్ధన్ లు స్థానిక కిరాణా షాపులు వస్తువులు తీసుకొని తిరిగి వస్తుండగా ఇదే గ్రామానికి చెందిన తుమ్మల మధు అనవసరంగా వారిని దూషించి దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకొని అక్కడికి వెళ్ళిన అన్నదమ్ములైన పెద్దళ్ళ నవిన్, ప్రవిణ్, ప్రభులు మధును నిలదిసి ప్రశ్నించగా మిగతా మరో 20 మందికి దళితేతరులు వాళ్ళ పై కూడా దాడి చెశారన్నారు. అడ్డం పొయిన దళిత మహిళ శ్యామల ఆమె భర్త ఆశయ్య లను సైతం కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డారన్నారు. అదె రోజు బాధితులు శివ్వంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు తుమ్మల మధు మరో అయిదుగురి పై పోలీసులు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినందున నిందితులను అరెస్టు చెసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బాధితుడు నవిన్, పవన్, ప్రవీణ్, ప్రభు, వేణు అఖిల్, శ్రీను, పోచయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.






# మంత్రి కొండ సురేఖను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలంలోని పాంబండ శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖను, డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ రామ్మోహన్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ మోత్కూర్ వెంకటేష్, కులకచర్ల మండలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య,యువ నాయకులు బాలకృష్ణ,కొడుదుటి భాను,దొమ్మ గణేష్,మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది.

# సీనియర్ జర్నలిస్టు ఉస్మాన్ ఖాన్‌కు జీవనసాఫల్య పురస్కారం

జూలై 20న హిందూపురంలో అవార్డు ప్రదానం ప్రజా గొంతుక జులై 14 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి మూలకలపల్లి:ప్రముఖ కాలమిస్టు,కవి,రచయిత,అనువాదకులు యండి.ఉస్మాన్ ఖాన్‌కు ప్రతిష్టాత్మక గిడుగు వెంకట రామమూర్తి జీవన సాఫల్య జాతీయ సాహితీ సేవా పురస్కారం 2025 ప్రకటించారు.ఈ నెల 20 వ తేదీన హిందూపురంలోని సెవెన్ స్టార్ ఫంక్షన్ హాల్ లో భారత సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి గోపాల గౌడ చేతులమీదుగా ఉస్మాన్ ఖాన్ కు ఈ అవార్డును అందజేయనున్నారు.తెలుగు




సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించుకున్న గిడుగు వెంకట రామమూర్తి స్మరణలో ప్రతీ సంవత్సరం ఈ అవార్డు అందజేస్తుంటారు.యండి ఉస్మాన్ ఖాన్ తమ రచనల ద్వారా తెలుగు,ఉర్దూ,భాషల్లో అనేక సామాజిక సమస్యలపై రచనలు చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు.ఉస్మాన్ ఖాన్ గత మూడున్నర దశాబ్దాలుగా తెలుగు,ఉర్దూ,భాషల్లో సాహిత్యరంగానికి సేవలందిస్తున్నారు.సమకాలీన సామాజిక అంశాలపై విశ్లేషణాత్మక కాలమ్స్,కవిత్వం,పత్రికా రచనలు చేశారు.ఆయన విశిష్ట సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ,సత్యసాయి రచయితల సంఘం,అఖిల భారత షహీద్ టిప్పుసుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు.భారత సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాల గౌడ,ప్రముఖ గజల్ దిగ్గజం గజల్ శ్రీనివాస్,ఆచార్య రవిశంకర్ గురూజీ,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మెళవాయి గోవిందరెడ్డి,విశ్వవిజ్ఞాన విద్యాపీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా తదితరులు పాల్గొంటారు.జస్టిస్ గోపాల గౌడ చేతులమీదుగా ఉస్మాన్ ఖాన్‌కు అవార్డు ప్రదానం జరగనుందని నిర్వాహకులు తెలిపారు.



# కార్మికులపై దుర్భాషలాడిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/ ఇల్లంతకుంట / ప్రతినిధి/ రాజు యాదవ్

పంచాయతీ సిబ్బంది కారోబార్ ,కార్మికుడి,పై దాడి చేసిన, వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలిలి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారుఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం రోజున పంచాయతీ కార్మికులతో కలిసి శనివారం రోజున కారోబార్ కార్మికుడి పై జరిగిన దారికి నిరసనగా విలేకరుల సమావేశం నిర్వహించి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు భద్రత లేకుండా, బరోస లేకుండా, ప్రజల్లో చులకన భావంతోటి చూస్తున్నారని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై నానా దుర్భాషలాడి దాడి చేసిన వ్యక్తులపై వెంటనే, పోలీస్ శాఖ, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని దిగుతామని, లేదంటే గ్రామపంచాయతీ విధులను నోటీసు ఇచ్చి బహిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కొత్తూరు మల్లయ్య, మండల నాయకులు రాచపల్లి మొగిలి, చందగల కుమార్, రాకేష్, దేవేందర్, మల్లేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# అనాధ కి ఎండీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జులై 14,







సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లో మానవతా సేవలకు మద్దతుగా గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఎండీర్ ఫౌండేషన్, మరోసారి తన సహానుభూతి చాటుకుంది. ఇటీవల గుర్తు తెలియని ఓ అనాధ మృతదేహం ఎండీర్ ఫౌండేషన్‌కు అప్పగించబడింది. అతనికి సంబంధించిన వివరాలు లభించకపోవడంతో, కుటుంబం ఉందో లేదో తెలియకపోవడంతో మానవతా దృక్పథంతో ఎండీర్ ఫౌండేషన్ తామే అతనికి కుటుంబ సభ్యులమని భావించి సంపూర్ణ ఘనతతో అంత్యక్రియలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎండీర్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీ మధు మాట్లాడుతూ, అనాధ మృతదేహం అని పేర్కొనడం కన్నా, ఇది దేవుడు మాకు అప్పగించిన ఒక బాధ్యత. ఎవరి సాయం లేకపోయినా, చివరి క్షణాల్లో మనుషులుగా మనం చూపవలసిన ప్రేమ, గౌరవమే నిజమైన మానవత్వం. అందుకే మా ఫౌండేషన్ నిరంతరం ఈ సేవలు చేస్తోంది, అని తెలియజేశారు. మరిన్ని సేవలు, విస్తృతంగా కొనసాగించాలన్న సంకల్పంతో ఎండీర్ ఫౌండేషన్ ముందడుగులు వేస్తోంది.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన..

**తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్**







పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అజ్మీర తండా గ్రామంలో 2 కోట్ల 50 లక్షలతో అజ్మీర తండా నుండి రాకాసి తండా రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మరమ్మత్తు పనులకు, హైదర్ సాయి పేట గ్రామంలో హైదర్ సాయి పేట నుండి సీరోలు (ఆకేరు) వరకు ఒక కోటి 65 లక్షలతో, హైదర్ సాయి పేట నుండి చిలక్కోయలపాడు వరకు 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి జల్లేపల్లి గ్రామంలో జల్లేపల్లి నుండి దేవుని గుట్ట వరకు 4 కోట్ల 18 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ గ్రామంలో 83 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని, 6 లక్షల రూపాయలతో త్రాగు నీటి ఏర్పాట్లు చేశామని అన్నారు.గత ఏడాది వరదల కారణంగా కొట్టుకొని పోయిన గోపాలపురం జల్లెపల్లి రోడ్డు బ్రిడ్జిను 33 కోట్ల రూపాయలతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి రావి చెట్టు తండా రోడ్డు 20 కోట్లతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి జల్లెడుపల్లి రోడ్డు 27కోట్లతో చేసుకుంటున్నామని అన్నారు.పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు మంచి వసతులు కల్పించాలని సుబ్లైడ్ గ్రామంలో 2 కోట్ల 70 లక్షలతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణ పనులకు, సుబ్లైడ్ గ్రామంలో ఒక కోటి 30 లక్షలతో నిర్మించనున్న పాలేరు-మరిపెడ రోడ్డు లోనీ సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. సుబ్లేడ్ గ్రామంలో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని అన్నారు.పాలేరు మరిపెడ రోడ్డు 16 కోట్లతో మంజూరు చేశామని, త్వరలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సుబ్లేడ్ గ్రామంలో దాదాపు 35 కోట్ల రూపాయలతో గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, నేటి నుంచి 3 లక్షల 55 వేల నూతన రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని అన్నారు.22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మొదటీ విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బతీసినప్పటికి, రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్లను జమ చేశామని, రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీచేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు.పేద ప్రజలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలు పెంపు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల నిధులు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ హరీష్ కుమార్, విద్యా శాఖ ఇ ఇ విన్సెన్ట్, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ఎంపీఓ సూర్యనారాయణ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి చావా శివరామకృష్ణ రామ సహాయం నగేష్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోద మంగీలాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ పోట్ల కిరణ్ లంజపల్లి శ్రీనివాస్ తవడబోయిన కృష్ణ కట్కూరు శ్రీనివాస్ రెడ్డి మోరపాక నాగయ్య అజ్మీర బాలాజీ నాయక్ అజ్మీర రవి ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 15 జులై 2025

# సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం - కప్పాటి పాండురంగా రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బాచుపల్లిలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్ల నిర్మాణాని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ఇందిరమ్మ కమిటి సభ్యులుతో కలసి ముగ్గుపోయించి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ సొంతిల్లు నిర్మించుకోవడం అనేది ఎలాంటి వారికైనా ఒక అపురూపమైన కల.మరి పేదలకు సొంతిల్లు నిర్మించుకోవడం అనేది జీవితంలో చాలా పెద్ద కల. పేదలకు, గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు బాచుపల్లి గ్రామానికి ఇప్పటివరకూ 35 ఇళ్ళు మంజూరు అయ్యావని, మంజూరు అయిన వాటికి ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది అందులో 30 ఇండ్లు వరకు నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రాకమునుపు ఎన్నికల్లో ప్రతి పేదవాడికి రెండు పడకల గది నిర్మించి ఇస్తామని చెప్పి గత పది సంవత్సరాలలో మండలం ఏ ఒక్కరికి మచ్చుకకైనా కెసిఆర్ చెప్పినట్లుగా కాని ప్రభుత్వం ద్వారా రెండపడకల గది మంజూరు చేయలేదు ఇవ్వలేదు అని అన్నారు.కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది అని పాండురంగా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చేవులపల్లి కృష్ణ, ఉపాధ్యక్షుడు యాలాల రాఘవేందర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మలగల విజయ్, సభ్యులు అనేగొని నవీన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తుల శ్రీశైలం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జంగిర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కటం దేవేందర్ గౌడ్, పగడాల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల శ్రీశైలం మరియు గ్రామ పెద్దలు సిరిగిరి కిరణ్ కుమార్ చారి, కుమారి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది

# శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లి బోనాలఉత్సవాలు

బోనాలు ఉత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జులై 14, పటాన్‌చెరు నియోజకవర్గంలోని గడ్డపోతారం గ్రామంలో బోనాల పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు ఆయనను ఆదరంతో సన్మానించారు. బోనాల సందర్భంగా గ్రామంలో డప్పుల వాయిద్యాల నడుమ ఊరేగింపు జరగగా, మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై ధరించి తల్లికి నైవేద్యం సమర్పించారు. ప్రిథ్వీరాజ్ గ్రామ ప్రజలతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని వారి ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోనాలు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యత, సాంఘిక సౌహార్దాన్ని పెంపొందిస్తాయి, అని పేర్కొన్నారు. బోనాల పండుగ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలంలోని బేగంపేట గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలారం బండి ఊరేగింపులో పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు,







# ట్రంక్ లైన్ పనులపై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించాం. ప్రస్తుతం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30 చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి," అని అధికారులను ఆదేశించారు.బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన నిధులతో ఆరు చోట్ల ట్రంక్ లైన్ పనులు సాగుతున్నాయని, వీటి కోసం రూ. 5611 కోట్లు నిధులు ఖర్చవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీ ప్రాంతాల్లో ట్రంక్ లైన్ పనుల పురోగతిపై సమీక్షించి, అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో ఎస్ఎన్‌డిపి నాలా డీఈ అనురాధ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వేణుగోపాల్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వెంకన్న, వర్క్ ఇన్స్పెక్టర్లు, మరియు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అమరజీవి కామ్రేడ్ మాజీ గుండా మల్లేష్ 79వ జయంతి

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా సోమవారం బెల్లంపల్లి పట్టణంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన సిపిఐ దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ గారి 79 వ జయంతిని పురస్కరించుకోవడం జరిగింది, వారు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ గారి ఆశయ సాధన కోసం పట్టణ పార్టీ ఎల్లవేళల కృషి చేస్తుందని తెలియజేస్తూ పట్టణంలో పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి అందరు కూడా కృషి చేసి పార్టీ బలోపేతానికి కంకణ భక్తులు కావాల్సిందిగా వారు కోరినారు, ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రామడుగు లక్ష్మణ్ గుండా మల్లేష్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది, అనంతరం మాట్లాడుతూ గుండ మల్లేష్ నాటి నుండి తుదిశ్వాస వరకు బడుగు బలహీన పేద వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేశారని భూమిలేని వారికి భూమి ఇచ్చి ఇల్లు లేని వరకు ఇండ్లు పంచి బూటకపు ఎన్కౌంటర్లపై గలమెత్తిన ఏకైక నాయకుడు గుండా మల్లేష్ గారు మరియు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అవినీతికి తావు లేకుండా నిస్వార్ధంగా ప్రజా శ్రేయసుకు పాటుపడినటువంటి గుండా మల్లేష్ గారు ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకృష్ణ కమిటీ ముందు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను సిపిఐ పార్టీ శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాదాన్ని వినిపించి రాష్ట్ర సాధనలో శక్తివంచనకు తావులేకుండా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది మరియు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనలేని సేవలందించినటువంటి గుండా మల్లేష్ గారు ఈరోజు మనలో లేవకపోవడం చాలా బాధాకరమని వారన్నారు, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ ఆనాటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వం మరియు గుండ మల్లేష్ మల్లేష్ చేసినటువంటి పోరాటాలు గుర్తుతెచ్చుకొని మరి ఈనాటి నరేంద్ర మోడీ ఆ పోరాటాలను వాటి ద్వారా సంక్రమించిన హక్కులను అణిచివేతకు గురి చేస్తున్న తరుణంలో గుండా మల్లేష్ గారు లేని లోటు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని వారన్నారు, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీల ప్రజలందరి పక్షాన అనేక పోరాటాలు చేసి భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి అంచలంచలుగా కృషిచేసి సేవలందించిన వారిని ఈరోజు గుర్తు చేసుకుంటూ బెల్లంపల్లి ని ఒక విద్యాలయాల వనంగా తీర్చిదిద్ది బస్టాండ్ గాని రెండు ఫ్లైఓవర్ గాని ఆసిఫాబాద్ మరియు బెల్లంపల్లిలో ఎన్నో ప్రాజెక్టుల కోసం వారు ఎంతో కృషి చేసినారని వారన్నారు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ మాట్లాడుతూ పీడిత తాడిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అలుపెరుగని పోరాటాల కెరటం నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం గుండా మల్లేష్ గారు మరి ఆనాడు ఇంద్రవెల్లి లోని స్థూపాన్ని గుర్తుతెలియని ఆగంతకులు ధ్వంసం చేస్తే అసెంబ్లీలో అమరవీరుల పోరాటాల త్యాగాల కోసం గర్జించి మరి ఇంద్రవెల్లి స్తూప పునర్నిర్మాణంలో ప్రధానమైనటువంటి పాత్ర పోషించిన గుండ మల్లేష్ గారు ఈరోజు మనందరిలో లేకపోవడం మనందరి హృదయాలను కదిలించేటటువంటి విషయం అని గుండ మల్లేష్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్టు నాయకులంతా గుండ మల్లేష్ గారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరినారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు గుండా సరోజ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ బి కే ఎం యు జాతీయ సమితి సభ్యులు అక్క పెల్లి బాబు బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతుల లక్ష్మీనారాయణ బి కే ఎం యు జిల్లా కార్యదర్శి గుండ చంద్రమాణిక్యం ఏ ఐ కె ఎస్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి మేకల రాజేశం కొండు బానేష్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు బొల్లం సోని పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం బొంకురీ రామచందర్ బందారి శంకర్ పట్టణ నాయకులు స్వామి దాస్ తిరుమల రాయమాలు రవిశంకర్ జమున నస్పూర్తి తిరుమలేష్ గుండ ప్రశాంత్ గుండా శంకర్ సందీప్ కమల పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో పూర్ణాహుతిఅన్నప్రసాదకార్యక్రమాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం మల్కాపురం గ్రామం నందు బోనాల ఉత్సవం సందర్భంగా చివరి రోజు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది.తదుపరి అన్నదాన కార్యక్రమం జరిగినది.ఇట్టి కార్యక్రమం కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు మరియు చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి చేతుల మీదుగా నిర్వహించడం జరిగినదిఇట్టి కార్యక్రమం నందు ధర్మకర్తలు బుర్ర స్వామి,అత్తాపురం అంజిరెడ్డి చిట్టంపల్లి జంగయ్య ,కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్ ,ఎల్లంకి రమేష్ చారి, శ్రీమతి సంగం యాదమ్మ మల్లేష్ ,ఫకీరు గణేష్ రెడ్డి ,చేపూరి మహేష్ ,ఈడుదుల లింగస్వామి ,పబ్బు కిరణ్ గౌడ్ ,శివప్రసాద్ శర్మ అర్చకులు మరియు సిబ్బంది గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పుస్తకాల పంపిణీ

ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ జూలై 14



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మూటపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పిల్లలకు బుక్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మనేని ప్రశాంత్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఆలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పూదరి వేణు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తొగరి చిన్న, ఉపాధ్యక్షులు బెక్కెం రాకేష్, పాఠశాల చైర్మన్ పందిరి వనిత, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ ఆంధోల్ మైసమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న పబ్బు రాజు గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పసల్ చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్ గ్రామంలోని ఆంధోల్ మైసమ్మ అమ్మవారి 20వ బోనాల ఉత్సవాలలో పాల్గొన మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకరరెడ్డి మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్ మరియు చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ దేవాలయ చైర్మన్ చిలుకూరి మల్లా రెడ్డి మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.




# పేదోడి ఇంటి స్థలంపై.దళారుల కన్ను


పేదోడికి ఒక న్యాయం... ఉన్నోడికి మరో న్యాయం జైత్వారం గ్రామంలో పేదోడికి 20 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఇంటి స్థలం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని జైత్వరం గ్రామంలో గత 25 సం? క్రితం కాంగ్రెస్ హయంలో గ్రామంలోని కొంత మంది గ్రామస్తులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చారు అందులో ఒకరు కమ్మరి లక్ష్మయ్య . అతనికి రియంది సంతానం అందులో 6 గురు కుమారులు 2 కుమార్తెలు. కొన్ని అనివార్యా. కారణాల వల్ల ఊరు విడిచి హైద్రాబాద్ అంతుకు దేరువు కోసం వెళ్ళారు. వెళ్ళిన 2 సం? కాలంలో తిరిగి మళ్ళి రామంకి వచ్చారు. అందులో ఒక కుమారుడు మొదటి సంచి గ్రామంలోనే జీవనం కోనసాగిస్తు ప్నాడు. అయితే 25 సం౹౹ క్రితం. జె – ప్రభుత్వం ఇచ్చిన త రామ కంఠం ఇల్ల స్థలంను 175 గజాలు ఇప్పుడు నాది అంటూ ముందుకు వచ్చాడు. అన్ని దాక్యుమెంట్స్ ని, మాజీ పట్వంచని విచారించగాం. అది మంజీ సర్పంచ్ అయిన అంజయ్య సంతకంను ఫోర్జరీ చేసి నకిలి పత్రాలను సృష్టించి ఆ పేరు మీద రిజిసన్ చేయించుకున్నాడు. 25 సం౹౹ క్రితం మాకు ఇచ్చారు మేము ఎవ్వరికి అమ్మలేదు, అది మాది. మేము ఇల్లు కట్టుకుందాం. అని 2 సం౹౹ క్రితం బెస్మెంట్ కూడా కట్టాము అని కమ్మతి లక్ష్మయ్య, కోడాళ్ళు, కూమార్తె, కుమారులు చంపు చెప్పారు. అంతే అప్పుడున్న మంచి సర్పంచే అంజయ్య, ఇప్పుడు వున్న సెంటర్, రామంలోని పెద్ద మనుషులు మరియు గ్రామస్థులు మాటలలో –చెప్పడం జరిగింది




# ఇది గృహ నిర్మాణం కాదుప్రజలగుండెల్లోభరోసానిర్మాణం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క........ ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ మరియు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల అందజేసే కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భారీగా తరలివచ్చి డిప్యూటీ సీఎం కి స్వాగతం పలికిన మధిర ప్రజానీక%శీ%స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూరాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లుప్రతి వారం బిల్లులు చెల్లింపు వేగంగా ఇంటి నిర్మాణానికి నిధుల మంజూరుదేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రతి నెల ఆదాయంరైతులకు పిలుపు: మహిళా సంఘాలకు భూములు లీజుకు ఇవ్వండి ు ఎకరాకు ?35,000 ఆదాయం మహిళల కోసం ప్రత్యేకంగా మైక్రో ఇండస్ట్రియల్ పార్కులు, ఉచిత బస్సు ప్రయాణాలు ఆర్ ట్టీ సీ కి లీజుకు మహిళా సంఘాల నుంచి ఇప్పటికే 150 బస్సులు లక్షల్లో ఆదాయం 1 సంవత్సరంలో 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి ?22,500 కోట్లు 21,600 కోట్ల వడ్డీ లేని రుణాలు %-% కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు 200 కోట్ల పెట్టుబడితో 104 స్కూల్స్ ఇది గృహ నిర్మాణం కాదు ప్రజల గుండెల్లో భరోసా నిర్మాణం అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు.








# సాహిత్యం లో బహుముఖ ప్రజ్ఞాశీలిపెద్దిరెడ్డి గణేష్

జ్ఞానపీఠ అవార్డుకు యోగ్యుడు పెద్దిరెడ్డి గణేష్ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ ఘనంగా పెద్దిరెడ్డి గణేష్ అభినందన సభ ప్రజా గొంతుక న్యూస్, (జులై 14)సూర్యాపేట ప్రతినిధి: పెద్దిరెడ్డి గణేష్ సాహిత్యంలో బహుముఖ ప్రజ్ఞాశీలి అని కళలు, సాహిత్యం అంటే ఎంతో ప్రాణమని దానితో ప్రయాణం సాగించడం హర్షణీయమని ప్రముఖ సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత అనంత శ్రీరామ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్ లో ఆదివారం రాత్రి ప్రముఖ రచయిత, కవి, ఎన్టీఆర్ స్మారక అవార్డు, ఎన్టీఆర్ ఎక్స్ రే సాహితీ సంస్థ అవార్డుల గ్రహీత, మనమ్ వికాస వేదిక అధ్యక్షులు, సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్ అభినందన సభ ఆహ్వాన కమిటీ అధ్యక్షులు మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళలను ప్రోత్సహించడంలో అందరి మన్నలను పొందడం లో పెద్దిరెడ్డి గణేష్ అందవేసిన చెయ్యి అని, రెండు దశాబ్దాలకు పైగా సూర్యాపేట ఖ్యాతిని, సంస్కృతిని, చరిత్రను, బాహ్య ప్రపంచానికి ఇనుమడింప చేయడంలో ఆయన కృషి మరువలేనిదని ప్రశంసించారు. సాహిత్యంపై మక్కువతో సుదీర్ఘ ప్రయాణం చేయడం హర్షణీయమని తెలిపారు. కవులని,కళాకారులను, ప్రోత్సహిస్తూ అనేకమంది సినీ గేయ రచయితలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న పెద్దిరెడ్డి గణేష్ కు జ్ఞానపీఠ అవార్డు రావాలని ఆయన ఆకాంక్షించారు. అభిమానులు, కవులు, కళాకారులు, స్నేహితులతో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సాహిత్య ప్రేమికులని పెంచడమేనన్నారు. పోరాటాల స్ఫూర్తి గడ్డపై సాహితీ ఆణిముత్యం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుద్దాల అశోక్ తేజ పుట్టిన ఈ పోరాటాల గడ్డపై మరో చైతన్యవంతమైన సూర్యాపేట ఆణిముత్యం పెద్దిరెడ్డి గణేష్ అని తెలిపారు. కవితలు, రచనలల్లో రాణిస్తూ అభినందన కార్యక్రమాన్ని తనను ఆహ్వానించడం మర్చిపోలేని అనుభూతి కలుగుతుందని అన్నారు. సాహితీ కవిత రచనల పట్ల గణేష్ కృషి మరువలేనిదని సాహిత్య కళామ తల్లికి ఎంతో ప్రశాంతమైన వాతావరణం, మేధాశక్తి, ఆసక్తి, నిబద్ధత,అభిరుచి కావాలన్నారు. తాను స్వయంగా రచించిన పుస్తకాలన్నీ అచ్చువేసి ఎందరో మహనీయుల ప్రముఖుల పేరు మీద అంకితం చేయటం గణేష్ కే సాధ్యమైందని తెలిపారు. ఆర్థిక రంగ నిపుణులుగా, వర్తమాన అంశాలపై మంచి పట్టున్న ధీశాలని కొనియాడారు. ఈ సందర్భంగా కళాభిమానులు, కవులు, రచయితలు, సాహిత్య ప్రేమికులు పెద్దిరెడ్డి గణేష్ ని ఘనంగా శాలువాలు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా , సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలామహదేవ్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్, వాసవి భవన్ అధ్యక్షులు తోట శ్యామ్, డాక్టర్ విజయకృష్ణ, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్, అడ్వకేట్ శశిధర్, భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఇరిగి కోటేశ్వరి,గాలి శ్రీనివాసు, కవి తికుళ్ళ సాయి రెడ్డి, ఫిలిం డిస్ట్రిబ్యూటర్ అప్పం శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పట్టణ ప్రచార కార్యదర్శి బొలిశెట్టి మధు, అడ్వకేట్లు శ్రవణ్ కుమార్, మేడిగ ఈశ్వర్ కుమార్, డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్, పెద్దిరెడ్డి కల్యాణ్, భాగ్యశ్రీ వెంకన్న , మనం వికాస వేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.

– మెతుకు సైదులు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని బలోపేతం చేయుటకోసం ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని, తరగతికొక గది తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని, మరియు ప్రధానోపాధ్యాయుని పోస్ట్ మంజూరు చేయాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని, సోమవారం చౌటుప్పల్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వ క్యాంపెయిన్ లో పాల్గొనిన జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ, విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కనీసం 15% కేటాయించాలని , ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని, ఖాళీగా ఉన్న డీఈవో, డిప్యూటీ డిఇఓ పోస్టులను మంజూరీ చేస్తూ ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. బకాయి పడిన డిఎ లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సీ నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని, ఉద్యోగులు, ఆరోగ్య సంరక్షణ పథకం సక్రమంగా అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు జీతం చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.గురుకుల పాఠశాలల రాష్ట్ర ఉపాధ్యక్షులు పయ్యావుల భరత్ మాట్లాడుతూ గురుకుల పనివేళలో మార్పు జరగాలని, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజిక్ టీచర్స్ కు బోధనేతర పనుల నుండి తొలగింపు, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కే శ్రీను, ఎస్ పరమేశం, జిల్లా కమిటీ సభ్యులు జి జగన్ తదితరులు పాల్గొన్నారు.



# ముత్యంపేటలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం

**ప్రజా గొంతుక/మల్యాల**

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో సోమవారం స్థానిక సంస్థల సన్నాహక సమావేశం కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతులకు 11 సార్లు రైతుబంధు దాదాపుగా 70 వేల కోట్ల రూపాయలు మరియు రైతు బీమా 24 గంటల ఉచిత విద్యుత్తు సకాలంలో ఎరువులు విత్తనాలు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా లక్ష రూపాయలు ఆసరా పెన్షన్లు 200 నుంచి 2016కు పెంచి ఇచ్చారన్నారు.గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వంలో అనేక గ్రామపంచాయతీలు అభివృద్ధిలో పథంలో దూసుకెళ్లాయన్నారు.60 ఏళ్లు అభివృద్ధికి నోచుకోని పల్లెలు నేను ఎమ్మెల్యే గా ఉన్న గత ఐదు సంవత్సరాల పాలనలో అద్భుతంగా అభివృద్ధి చేసామన్నారు. ఉదాహరణకు ముత్యంపేట నూతన గ్రామపంచాయతీ భవనం పల్లెదావకాన అని గుర్తు చేశారు. అదేవిధంగా రాబోయే స్థానిక ఎలక్షన్లలో రిజర్వేషన్లు ఏది వచ్చిన టికెట్టు ఎవరికి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ అన్నికి స్థానాలు గెలిచే విధంగా అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు.రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో మనం ఓటు అడగటానికి మనకు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మనకు చాలా ఉన్నాయి.వాటన్నింటినీ ప్రజల వద్దకు తీసుకెళ్లి మనము ఓటు అడగాలి అని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.గ్రామాలలో ఈ స్థానిక ఎలక్షన్లలో ప్రజలతో పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో పథకాలు ఏ విధంగా ఇంటింటికి అందాయ్.గడిచిన 20 నెలల కాంగ్రెస్ పాలనలో పథకాలు ఎంత వరకు అందినాయి అని ముఖ్యంగా వివరించి ప్రజలను ఓటు అడగాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. మరియు ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలల కాలంలో రైతులు ప్యాక్స్ సెంటర్ ల వద్ద యూరియా బస్తాల లైన్ కొరకు చెప్పులు ఆధార్ కార్డులు ఉంచే స్థితికి తీసుకువచ్చారు. మరియు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయి. నాణ్యమైన కరెంటు లేదు,వరద కాలువలో నీళ్లు లేవు.గత సంవత్సరం మనం అడిగితేనే వరద కాలువలో నీళు నింపారు. ఇప్పుడు కూడా దాదాపుగా నీళ్లు వదలండి అని మళ్లీ మనం అడిగే పరిస్థితి తీసుకువచ్చారని వివరించారు. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేయిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన విషయాల కూడా ప్రజల వద్దకు వెళ్లి వివరించాలి అని తెలిపారు. ఈ విధంగా ప్రతి గ్రామపంచాయతీ ఎంపీటీసీ పరిధిలో స్థానిక నాయకులు అందరూ కష్టపడి పనిచేసి తిరిగి గ్రామ స్థాయిలో వార్డ్ మెంబర్ నుంచి మండల స్థాయిలో ఎంపీపీ వరకు జిల్లా స్థాయిలో జడ్పీ చైర్మన్ వరకు అన్నీ స్థానాలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు గెలిచే విధంగా పనిచేయాలని కోరారు ఈ ఎంపీటీసీ సన్నాక సమావేశాలు కొండగట్టు ఆంజనేయస్వామి ఆశీస్సులతో ముత్యంపేట నుంచి ప్రారంభించడం నాకెంతో సంతోషంగా ఉంది అని కొండగట్టు అంజన్న ఆశీస్సులతో మల్యాల మండలంలోని అన్ని ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను గెలుస్తామని ఆ కొండగట్టు అంజన్న దీవెన ఉంటుందని నేను నమ్ముతున్నాను అని తెలిపారు.అదేవిధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వం కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధి కోసం 500 కోట్లు కేటాయించి 100 కోట్లు విడుదల చేసి సంతల్లోద్దికి నీటి వసతి కల్పించడానికి పనులు ప్రారంభిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము ఆ పనులను రద్దు చేయడంతో కాంట్రాక్టర్ పనులను ఆపివేసే పరిస్థితికి తీసుకొచ్చారు. అదేవిధంగా నేను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో కొండగట్టు పైన 15 మందికి ఉద్యోగాలు కల్పించిన విషయం గుర్తు చేశారు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వము ఆ ఉద్యోగాలను తీసివేయడం జరిగింది అని ఆరోపించారు. ఈ విధంగా స్థానిక సమస్యలను ఇంటింటికి చేరవేస్తూ ప్రజలకు వివరించి రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఎవరికి టికెట్ వచ్చిన రిజర్వేషన్లు ఏది వచ్చిన గెలిపించి తీరాలని కోరనైనది ఈ కార్యక్రమంలో ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ త్రినాథ్, గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం మల్లేశం, మాజీ ప్యాక్స్ చైర్మన్లు సాగర్ రావు, మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ శ్రీలత, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఎడపల్లి అశోక్, మల్యాల మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు అజారుద్దీన్, గ్రామంలోని ముఖ్య నాయకులు మరియు 2001 నుంచి కేసీఆర్ వెంట ఉన్న సీనియర్ నాయకులు బద్ధం రామచంద్రారెడ్డి, కాటిపల్లి స్వామిమిరెడ్డి, సంత మోహన్ రెడ్డి, దుమ్మ పోశయ్య,బుర్ర అంజయ్య, బాలే సంజీవ్, కొంక నర్సయ్య, డిష్ మల్లేశం,పంజాల మల్లేశం, పంజాల శ్రీనివాస్, కొండగట్టు యూత్ మెంబర్స్ ధశరథం, దొంతరవేని శేఖర్, చంద్, అరుణ్, జోగినిపెల్లి శ్రీనివాస్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు. ?



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 15 జులై 2025

# కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్‌మల్లన్న పైపిర్యాదు

ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ జూలై 14



కవితపై అనుచిత వాక్యాలు చేసిన తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి: బర్కం మల్లేష్ బి.ఆర్.యస్ పార్టీ నిజామబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సి గౌరవ కల్వకుంట్ల కవితక్క పై తీన్మార్ మల్లన్న (ఆలియాస్ చింతపండు అనిల్ కుమార్) అనుచిత వాఖ్యలుచేసి, వారి ఆత్మ అభిమానం దెబ్బతినేలా మాట్లడడాన్ని రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తూ, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని స్థానిక పోలీస్ స్టేషన్ యందు పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల %ఽ% పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ , మాజీ ఏఎంసీ ఛైర్మన్ మారంపెల్లి రాణి , మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, సాయికుమార్, వల్లకొండ మహేష్, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, మైనార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి వేణు, నాయకులు భూక్య లక్ష్మి, శ్రీరాముల సత్యనారాయణ, జానా గంగాధర్, ప్రశాంత్ రావు,అడేపు కృష్ణ , లింగం గౌడ్, బాబ్లు,హరీష్ ,తిరుపతి, వినోద్, రాంచంద్రం, మహేష్, అజ్జు, కుమార్,చంద్రయ్య, దారవత్ శ్రీను, రజీనికాంత్, రాజేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం హనుమాన్ ఆలయం లో నీళ్ళు పోసిన గ్రామస్తులు

ప్రజా గొంతుక న్యూస్ కంగ్టి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో గ్రామస్తులు వర్ష కాలం ప్రారంభమై నెల కావస్తున్న వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు పంట పెట్టుబడి పెట్టి వర్షం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు సోమవారం యువకులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు గ్రామంలో గల హనుమాన్ ఆలయం లో ఒక్కొకరు 5 బిందెల నీళ్ళు పోసి భగవంతుణ్ణి వర్షం పడేలా చూడాలని ప్రాధేయపడ్డారు రైతులు బావుంటే దేశం బావుంటుంది అని అలాంటి రైతులు ఎల్లపుడు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ కేపీ కారు అద్దాలు ధ్వంసం..

అర్ధరాత్రి అగంతకుడి నిర్వాకం..
నిజాలు రాస్తున్నందుకే టార్గెట్ చేశారా..?
పోలీసులకు ఫిర్యాదు చేయనున్న కేపీ
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



నిత్యం తన అక్షరాల ద్వారా అభ్యుదయాన్ని సృష్టిస్తూ జర్నలిస్టుగా నిజాలను నిర్భయంగా రాస్తున్న ఎం.డి ఖాజాపాష (కేపీ) తార్ జీప్ కారు అద్దాలను ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ధ్వంసం చేశారు. ఇటీవల పలు అంశాల మీద ఆసక్తికరమైన కథనాలను అందిస్తూ నిజాలు నిర్భయంగా రాస్తున్న జర్నలిస్ట్ కెపి వార్తల్లో నిలిచాడు. దీనితో అతనిపై అక్కసు తోనే ఎవరో ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని భావిస్తున్నారు. కేపీ ఇంటి పక్కన గల పార్కింగ్ స్థలంలో చాలా కార్లు పదుల సంఖ్యలో నిలబడి ఉంటాయి. కానీ ప్రత్యేకంగా కేపీ కారును మాత్రమే టార్గెట్ చేసి అద్దాలను పగలగొట్టారు. వాహనం వెనుక భాగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. 12 గంటలు దాటక సిసి ఫుటేజ్ లో నమోదైన అంశాలను పరిశీలిస్తే ఆ సమయంలో కుక్కలు కారు వద్దకు వచ్చి అరిచాయి. కారు అద్దాన్ని దోహదం చేసిన శబ్దాలు పెద్దగా వినిపించాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కేపీ తెలిపారు. జర్నలిస్ట్ కేపీ వాస్తవాలు వెలుగులోకి తెస్తున్నందుకే తట్టుకోలేని కొందరు నాయకులు ఈ విధ్వంసానికి పాల్పడి ఉంటారని, వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. కాగా దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కేపీ తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యల సాధనే ధ్యేయంగా పనిచేసే ఏకైక సంఘం

## పి ఆర్ టి యు టి ఎస్ సంఘం పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ మదన్మోహన్ యాదవ్

మహమ్మదాబాద్ జులై 14 ప్రజా గొంతుక న్యూస్




మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంపి ఆర్ టి యు టి ఎస్ సంఘంలో సభ్యత్వం ఒక వరం, సంఘం బలంగా ఉంటే ఉపాధ్యాయుల సమస్యలు ఏదైనా సాధించవచ్చు, సంఘం బలంగా ఉంటే విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది.ఈ సందర్భంగా మహమ్మదాబాద్ మండలంలోని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా హాజరై సమస్యల సాధన ముందుండే సంఘం పి ఆర్ టి యు టి ఎస్ సంఘం అని తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మదనుమోహన్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల చివరిలోపు ఉపాధ్యాయుల జి పి ఎఫ్ పార్ట్ ఫైనల్ అకౌంట్లో క్రెడిట్ అవుతాయని తెలియజేయడం జరిగింది.ఉపాధ్యాయుల పిఆర్సి కోసం ప్రత్యేక కార్యచరణ సంఘం చేపడుతుందని తెలియజేయడం జరిగింది.పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ అకౌంట్లో జమ చేసే బాధ్యతను సంఘం తీసుకుంటుందని తెలియజేశారు.ఉపాధ్యాయుల ప్రధాన సమస్య అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ రద్దు చేసేంతవరకు సంఘం ముందుండి పోరాడుతుందని తెలియజేశారు.ఆగస్టు చివరి వరకు హెల్త్ కాళ్లు వచ్చే విధంగా సంఘం ప్రయత్నం చేస్తుందని తెలియజేశారు.సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయుల అమౌంట్ను త్వరలోనే చమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలు సమస్యలను ఉపాధ్యాయులు లేవనెత్తితే వాటికి సమాధానాలు ఇవ్వడం జరిగింది.ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సంఘంలో సంఘ సభ్యత్వాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజు నాయక్, మండల ఎం.ఎన్.ఓ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి సురేందర్ రెడ్డి, పి ఆర్ టి టీఎస్ మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, సంఘ పెద్దలు శ్రీ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఖాదర్, శ్రీ తిరుపతి రెడ్డి, శ్రీ విజయ్ గౌడ్, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీ గీతా, జిల్లా కార్యదర్శులు శ్రీ హనుమంతు, శ్రీ విష్ణు గౌడ్, మండల మహిళా కార్యదర్శి శ్రీ మంజుల, పాల్గొనడం జరిగింది.



# కేజీబీవీ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులకు అనుగుణంగానే పరిమితిలోపుప్రవేశాలుకల్పించాలని...

-జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 13 (ప్రజా గొంతుక):

సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో కేజీబీవీ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఉన్న మౌలిక వసతులు,బోధన, వసతి వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని మాత్రమే ప్రవేశాలు చేపట్టాలని, అనవసరంగా పరిమితికి మించి అడ్మిషన్లు ఇవ్వడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురికావొచ్చని తెలిపారు.ప్రతి ఒక్క విద్యార్థికి సరైన వసతులు అందించగల సామర్థ్యం ఉన్నపుడే అడ్మిషన్లు ఇవ్వాలని సూచించారు. అనాథలు, తల్లిదండ్రును కోల్పోయిన విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అడ్మిషన్లు తప్పనిసరిగా జిల్లా విద్యాధికారి ఆమోదంతోనే జరగాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం 7వ,8వ, 9వ తరగతుల్లో పరిమితికి మించి ప్రవేశాలు ఉన్నందున,రాబోయే మూడు సంవత్సరాల పాటు ఆ తరగతుల్లో కొత్త అడ్మిషన్లు తీసుకోకూడదని స్పష్టం చేశారు. ప్రతి అడ్మిషన్ తర్వాత విద్యార్థి సమాచారం యుడైస్ లో నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని,కేజీబీవీ ప్రిన్సిపల్స్,జిల్లా సమన్వయ అధికారి హంపయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉత్తమపదవ తరగతి విద్యార్థులకు సన్మానం

కట్ల నరేందర్ప్రజా గొంతుక న్యూస్ 14 07 2025







మెదక్ జిల్లా వెల్దుర్తి మండల జెడ్ పి హెచ్ ఎస్ లో కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు సన్మానం. పదవ తరగతిలో మండల స్థాయిలో మొదటి స్థానంలో వచ్చిన గుంటుకు భావనను, రెండో స్థానంలో వచ్చిన హనుమాద్రి చంద్ర వర్ధన్ మూడో స్థానంలో వచ్చిన జగ్గ శ్రీ చరణ్ లను సోమవారం నాడు వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి యందు నగదు పురస్కారంతో సన్మానించారు. జిల్లా స్థాయిలో కామిక్ కాంపిటేషన్ యందు ప్రథమ స్థానం పొందిన శ్రీ కీర్తనలను ఆరు నుంచి పదవ తరగతి వరకు వార్షిక పరీక్షల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు వచ్చిన విద్యార్థిని విద్యార్థులను సన్మానించడం జరిగిందని విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదివి గ్రామానికి పేరు ప్రఖ్యాతి తేవాలని నేటి బాలలే రేపటి పౌరులుగా భావితరాలకు వారి భవిష్యత్తులను నిదర్శనంగా నిలిచి మునుముందు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ వారు భవిష్యత్తులో ఎన్నో విజయాలను చవిచూడాలని ఆక్షాంసిస్తున్నానని వారు తెలిపారు ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా ఇవ్వడం జరుగుతుందని కట్లే నరేందర్ తెలియజేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఎంపిక చేసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని మీకు ప్రత్యేక కృతజ్ఞతలు అని మండల విద్యాధికారి ఏ. యాదగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య కొనియాడారు ఇలా ప్రతి ఒక్కరూ విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహం ఇస్తే వారు కూడా మునుముందు ఎన్నో చదువులనే కాకుండా ఆటపాటలలో కూడా మునుముందు విజయాలను సాధించే విధంగానే ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహిస్తే విద్యార్థులతో పాటు మా తోటి ఉపాధ్యాయులు కూడా వారికి సహాయ సహకారాలు అందించడంలోనే ముందు ఉంటామని ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, అమూల్య, శైలజ, పద్మజ, వెంకట్ రెడ్డి,వాణిశ్రీ,జయసుధ, విజయ్, ప్రశాంతి దేవి,రేణుక దేవి,రాము ఉపాధ్యాయులు పాల్గొన్నారు కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు స్వరూప, వైస్ చైర్మన్ విజయలక్ష్మి నరసింహులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్వీఆధ్వర్యంలో పాఠశాల ముందు పెద్ద ఎత్తున ధర్నా

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం పరిధిలోని తుప్రాన్ పేట బిసి వెల్ఫేర్ పాఠశాలలో ఐదోవ తరగతి చదువుతున్న సంధ్య విద్యార్థిని తెలంగాణ రాష్ట్రంలో విద్య శాఖ మంత్రి లేని పాఠశాల నిర్లక్ష్యంతో నిన్న రాత్రి బిల్డింగ్ పై నుండి కింద పడి చనిపోవడం జరిగింది.వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి న్యాయం చేయించిన బిఆర్ఎస్వి నాయకులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులునేటికీ 20 నెలలు కావస్తున్నా విద్య శాఖ మంత్రి లేని ప్రభుత్వం దేశంలోనే ఏకైక ప్రభుత్వం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటం ఆడిన ఏ ప్రభుత్వం కుడా ప్రజాక్షేత్రంలో నిలిచిన చరిత్రలేదని బిఆర్ఎస్వి మునుగోడు నాయకులు నలపరాజు రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఆషాడ మాస గోరింటాకు పండుగ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్, జూలై 14/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ప్రభుత్వ సంస్థ) ఆధ్వర్యంలోని సింగరేణి సేవ సమితి సోమవారం కొత్తగూడెం 3 ఇంక్లైన్ బంగ్లా ఏరియాలోని 3 ఇంక్లైన్ క్లబ్‌లో ఆషాడ మాస గోరింటాకు పండుగను అత్యంత ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకకు సింగరేణి సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జి. మధురవాణి మాట్లాడుతూ, సేవ మహిళలు, లేడీస్ క్లబ్ మహిళలందరూ కలిసి గోరింటాకు పండుగ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన సంప్రదాయమని ఆమె గుర్తుచేశారు. మహిళల సౌభాగ్యానికి, ఆరోగ్యానికి గోరింటాకు మంచిదని భావిస్తారని, అలాగే శరీరంలోని వేడిని తగ్గించడంలోనూ గోరింటాకు ఎంతగానో తోడ్పడుతుందని ఆమె వివరించారు. గోరింటాకు పెట్టుకోవడం కేవలం అలంకారప్రాయమే కాకుండా, మహిళల నమ్మకాలను, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని, అందుకే ఆషాడంలో ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి, ఇల్లందు సేవా అధ్యక్షురాలు వి. రమ, పద్మజా కోటిరెడ్డి, కొత్తగూడెం సేవా సెక్రటరీ వై. అనిత, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత మురళి, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, అలాగే ఇల్లందు సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సంప్రదాయ ఉత్సాహంతో, మహిళల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.

# ఇల్లు వస్తుందని బట్టి ( కాంగ్రెస్ పార్టీకి) కి మూడు సార్లు ఓటు వేశాను

ఎలిజాల శిరోమణి....ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర దెందుకూరు గ్రామం దళిత కాలనీ ఒంటరి మహిళ గౌరవ మల్లు భట్టి విక్రమార్క ఓట్లు వేస్తే మనకు ఇల్లు వస్తాయని నమ్మి మా కుటుంబం అంతా మూడుసార్లు బట్టి కే ఓట్లు వేశాముఇందిరమ్మ ఇల్లు మొదటి లిస్టులో ఒంటరి మహిళ నైనా నాకు ఇల్లు వస్తుందని ఆశించాను గత 15 సంవత్సరాల నుండి అద్దె ఇంటిలో వర్షానికి తడుస్తూ పాములు తేళ్లు నిత్యం ఇంట్లోకి వస్తుంటే వాటిని తట్టుకొని నివాసముంటున్న సెంటు భూమిలేని మహిళనైన నాకు తప్పక న్యాయం జరుగుతుందని ఆశించాను.ఆ లిస్టులో నా పేరు రాలేదు. రానందుకు నేను బాధపడలేదు కానీ లిస్ట్ లో వచ్చిన వారి పేర్లు చూసి నేను చాలా బాధపడ్డాను మా గ్రామంలో నాకంటే పేదలకు ఇల్లు వస్తే నాకు వస్తుందని ఆశ ఉండేది కానీ రెండంతస్తుల ఇల్లు ఉండి అద్దెలకు ఇచ్చే వారికి కూడా ఇల్లు వచ్చింది.20 ఎకరాల భూమి ఉన్న రైతుకు ఇల్లు వచ్చింది.ట్రాక్టర్ ఉన్నవారికి ఇల్లు వచ్చింది.గతంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారికి మళ్లీ ఇల్లు వచ్చింది.కాంగ్రెస్ కార్యకర్తలకు ఒకే ఇంట్లో ఇద్దరికీ ఇల్లు వచ్చాయిఇదెక్కడి న్యాయం మాలాంటి పేదలకు ఇల్లు ఇవ్వాలంటే ఇంతమంది పెద్దలకు ఇచ్చిన తర్వాత ఇస్తారా? ఇది సాధ్యమయ్యే పనేనా?నాకు జరిగిన అన్యాయంపై స్థానిక నాయకులను ప్రశ్నించగా మీకు చేతనైంది చేసుకోమని బెదిరించారు?మాలాంటి పేదలు బలహీనులు ఇంకేం చేస్తారు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేశానుఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ వ్యభిచారం చేస్తున్నారంటూ దుర్భాషలాడటం సరైనదేనా?పేదలు కడుపు మండి పోరాటం చేస్తే రాజకీయ వ్యభిచారమా? పదవుల కోసం కాంట్రాక్టులు కోసం ఇతర పార్టీ నాయకులను మీ పార్టీలో చేర్చుకోవడం ఏమంటారు నాకు తెలియదు గౌరవ కాంగ్రెస్ నాయకులారా కాంగ్రెస్ పార్టీ నాయకుల పుణ్యమా అని గ్రామంలో మా అమ్మ కి ఉన్న ఇంటి స్థలాన్ని వారి సహకారంతోనే ఇతరులు ఆక్రమించుకున్నారు వారికి అన్ని విధాల కాంగ్రెస్ నాయకులు సహకరించారు.నాకు ఇంటి స్థలం లేకపోవడం వల్లే నాకు ఇల్లు రాలేదని కనీస విషయం పరిజ్ఞానం లేని నాయకులు ప్రకటించారు.ఇంటి స్థలం ఉందని తెలిసి రెండోలిస్టులో వస్తుందని మరో నాయకుడు జోష్యం చెప్పారు. నేను మళ్ళీ మిమ్మల్ని అడుగుతున్నది నాకంటే ధనవంతులు పొలాలు ఉన్నవాళ్లు ఆస్తులు ఉన్నవాళ్లు ట్రాక్టర్లు ఉన్నవారికి మొదటి లిస్టులో ఇల్లు ఎందుకు వచ్చిందో దయచేసి వివరణ ఇవ్వండి. బలహీనులైన పేదలు పోరాటం చేస్తే రాజకీయ వ్యభిచారం ఎలా అవుతుందో వివరించగలరు? అసలు మీరు మాట్లాడే విషయాల్లో ఏమైనా వాస్తవాలు ఉన్నాయా?మా పోరాటాలకు అండగా నిలబడ్డ సిపిఎం పార్టీ నాయకులు పై తప్పుగా మాట్లాడటం తప్పుడు ప్రచారం చేయడం వల్ల నిజాలు అబద్ధాలు కావు అబద్ధాలు నిజాలు కావుఅనర్హులకు ఇల్లు ఇవ్వకుండాఅర్హులైన వారికి ఇల్లు ఇస్తే పోరాటం చేయాల్సిన అవసరం ఏముంది?

# కల్వకుంట్ల కవితపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు తీన్మార్ జై ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట జూలై 14 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఆదివారం క్యూ న్యూస్ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దిష్టిబొమ్మను తీన్మార్ మల్లన్న టీం శాయంపేట మండల అధ్యక్షుడు తీన్మార్ జయ్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ జయ్ మాట్లాడుతూ,తీన్మార్ మల్లన్న ఇటీవల బీసీల కోసం కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు తట్టుకోలేని కల్వకుంట్ల కవిత బీసీ ముసుగులో మళ్ళీ తెలంగాణ బీసీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కార్యాలయంపై దాడులకు పాల్పడిన ఘటనను అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రజల్లో మద్దతు కోల్పోయిన వారు ఇప్పుడు భౌతిక దాడులకే దిగి వస్తున్నారు. దాడులకు ప్రతిదాడులు జరుగుతాయని హెచ్చరించారు మళ్లీ దొరల పాలన నడుస్తుందనే సంకేతంగా, ముందుగానే మల్లన్న మీద మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు ఇదంతా ఒక రాజకీయ కుట్ర అని నిరసన తెలిపారు అనంతరం, కల్వకుంట్ల కవితను %ూ%1గా గుర్తించి, జాగృతి కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీ%శీ% శాయంపేట మండల తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు తీన్మార్ జయ్, అజిత్ కుమార్ తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ కొమురయ్య రవిచింతల, నరసయ్య బీసీ జేఏసీ జిల్లా నాయకుడు అడపా ప్రభాకర్ పటేల్, బిసి జేఏసీ అల్లి శంకర్ ,మాడిశెట్టి చిరంజీవి ,జక్కుల రఘు, రమేష్ ,కోల శీను తదితరులు పాల్గొన్నారు.

# సీవీ రెడ్డి) ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోలీస్ అకాడమీక్ ను ప్రారంభించిన దేప భాస్కర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) నూతనంగా ఏర్పాటు చేసుకున్న (సీవీ రెడ్డి) సీవీ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోలీస్ అకాడమీక్ ను ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %డ% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, కళ్యాణ్,పెద్దవూర సైదులు, జంగారెడ్డి ,శ్రీధర్ డైరెక్టర్లు వెంకట్ చోళ, మహేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, జితేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు




# సుబ్లేడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి అని మంత్రి కివినతి పత్రం

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్




ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల ప్రజానీకం మండల కేంద్రానికి రావాలంటే 15 కిలోమీటర్ల నుండి 35 కిలోమీటర్లు వరకు ప్రయాణం చేయవలసి వస్తుంది. అని అయినా పాలనా సౌలభ్యం లభించక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు అని. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గ్రామ అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు .సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో. పలు అభివృద్ధి కార్యక్రమాలో మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి. పర్యటించారు ఈ క్రమంలో సుబ్లేడ్ గ్రామంలో. గ్రామంలో పర్యటించిన మంత్రికి ఆ గ్రామ అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సుబ్లేడు గ్రామమునిజాం పరిపాలన నుండి రెవెన్యూ కేంద్రంగా( పిరక) గా సుమారు 100 గ్రామాలకు కూడలి కేంద్రంగా విలసిల్లినది సుబ్లేడ్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి హాస్టల్స్ పోలీస్ స్టేషన్ పోస్ట్ ఆఫీస్ పశుల దావకాన మొదలగు అన్ని కార్యాలయాలు అందుబాటులో ఉండేవి. అని ఈ గ్రామం ప్రస్తుతం పాలకుల నిరాధారణకు గురై అభివృద్ధికి ఆ మెడ దూరములో ఉన్నది. అని తెలిపారుఅప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి రెవెన్యూ( పెరక) ప్రతి కూడలి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించి ప్రజల ముంగిట్లోకి పాలన అనే నినాదంతో తాలూకా వ్యవస్థను రద్దు చేశారు తిరుమలాయపాలెం మండల పరిధిలోని అనేక మారుమూల గ్రామాలు సుదూర ప్రాంతంలో ఉన్న మండల కేంద్రానికి చేరుకోవటానికి చాలా వెయ్య ప్రయాసాలకు లోన్ అవుతున్నారు అధికారులు కూడా ఈ పెద్ద మండలంలో వారి కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ . స్పెషల్ చీఫ్ సెక్రటరీ . రెవెన్యూ సిసిఎల్ఏ వారికి లిఖితపూర్వకంగా మండల పునర్విభజనకు లిఖితపూర్వకంగా నివేదికలు పంపి ఉన్నాము అని తెలిపారు. ఈ గ్రామానికి చెందిన స్వర్గీయ శ్రేయబుల్లాఖాన్ ప్రముఖ పాత్రికేయుడు హిమ్రోజ్ పత్రికా ఎడిటర్ ను హైదరాబాద్ నాటి నిజాము గుండాలచే హత్యగావించబడ్డాడు ఇంతటి చరిత్ర కలిగిన సోయాబుల్లాఖాన్ గ్రామము సుబ్లేడు ఈ గ్రామమునకు అత్యంత సమీపంలో ఉన్న ఏలు వారి గూడెం. బీరోలు. బచ్చోడు మేడదపల్లి మొదలుకొని సోలిపురం కాకరవాయి నిజాయితీపురం వరకు రెండు వైపులా ఉన్న గ్రామాలు సుమారు 40000 వేలు పైచిలుకు జనాభా గలిగి 20 గ్రామపంచాయతీలకు అందుబాటులో ఉన్న సుబ్లేడును ఎలాంటి జాప్యం లేకుండా మండల కేంద్రంగా ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజానీకానికి పాలనాపరమైన సౌలభ్యాన్ని అందించేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాన్ని తొలగించవలసిందిగా. మంత్రి గవినతి పత్రం సమర్పించడం జరిగింది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు.బొబ్బిలి భరత్ చంద్ర,భూక్య వీరన్న నాయక్, వసపంగు వీరన్న, వనవాసం నరసింహారెడ్డి, గండమల్ల సుందర్, కూరపాటి విజయకుమార్, కామల్ల వీరయ్య, మెట్టు ఆంజనేయులు, గంధసిరి సత్యం, గుంజ ఎలమంద, తాళ్ల మల్లయ్య,కంచం వీరన్న, పోలే పొంగు బాలరాజు, తంగల రమేష్, పోలపొంగ ముత్తయ్య, భట్టి సూర్యనారాయణ, గంధసిరి నారాయణ బోనగిరి రమేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు,

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి



నిరుపేదల జనహృదయనేత పొన్నం ప్రభాకర్ అన్న ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట/ ప్రతినిధి/ రాజు యాదవ్

ఉద్యమాల పోరు బిడ్డ బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న మరియు హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ లను విమర్శించే స్థాయి బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ది కాదు అని ఫిషర్మెంట్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ అన్నారు ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీగా పొన్నం ప్రభాకర్ అన్న ఉన్నప్పుడు జమ్మికుంట ఉప్పల్ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసిన వ్యక్తి నిరుపేదల జనహృదయనేత ప్రభాకర్ అన్న బండి సంజయ్ రెండుసార్లు ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్నా గాని ఉప్పల్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం పది సంవత్సరాల లో ఎందుకు పూర్తి చేయలేదు జమ్మికుంట ప్రయాణికులకు సౌకర్యంగా ఉండాలని పలు ఎక్స్ప్రెస్ కోణార్క్ సంపర్క్ నిజాముద్దీన్ ట్రైన్లు ఆగుటకు పలుసార్లు ప్రయాణికులు దరఖాస్తులు పెట్టినప్పటికీ ఒక ఎక్స్ప్రెస్ కూడా జమ్మికుంటలో ఆగడం లేదు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో పొన్నం ప్రభాకర్ అన్న గారు చేసిన అభివృద్ధి తప్ప పది సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి లేదు అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి గారు మీద ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ మా నాయకులను విమర్శించే స్థాయి నీది కాదని మండిపడ్డారు



# ఫిజియోథెరపీ సెంటర్ ను తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు

ప్రజా గొంతుకన్యూస్/ జమ్మికుంట/ ప్రతినిధి/ రాజు యాదవ్ జమ్మికుంట పట్టణంలోని ఫిజియోథెరపీ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తన బృందంతో కలిసి తనిఖీ చేయడం జరిగింది, జమ్మికుంట పట్టణంలో ఒక ఫిజియోథెరపీ సెంటర్ వారు రిజిస్ట్రేషన్ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అప్లై చేసుకోవడం జరిగింది,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు హుజరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ చందు ఫిజియోథెరపీ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది తనిఖీ లో భాగంగా డి ఆర్ ఏ ఆక్ట్ ప్రకారం ఫిజియోథెరపీ సెంటర్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపడం జరుగుతుందని తెలిపారు,హుజురాబాద్ డివిజన్లోని ప్రైవేట్ హాస్పిటల్ లు రిజిస్ట్రేషన్ లేకుండా ఒకవేళ నడిపిస్తే డి ఆర్ ఏ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మహోన్నత పటేల్,జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 15 జులై 2025




## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి

వలిగొండ జులై 14 ప్రజా గొంతుక ప్రతినిధి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే ని కలిసి షాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కే నాగరాజు వి నరేందర్ జై సైదులు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది

**పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బి ఆర్ ఎస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి**

**తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు.రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పామని.. ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు.18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు.సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ పంపిణి చేస్తున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని తెలిపారు. భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణరావు,శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు





## గుర్రంపోడు మండలంలో పీఆర్టియు సభ్యత్వ నమోదు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు పీఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, పత్రిక ఉపసంపాదకులు కాలం నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డిల ఆధ్వర్యంలో గుర్రంపోడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పాఠశాలలు మండలంలోని నడికూడ, చేపూరు,పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల యందు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పీఆర్టియు సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పీ ఆర్ టియు గుర్రంపోడు మండల అధ్యక్షుడు ఎండీ గౌస్,ప్రధాన కార్యదర్శి వద్దిరెడ్డి మధుసూదన్ రెడ్డి,జిల్లా అసోసియేట్ కిరణ్ కుమార్,జిల్లా సంఘ బాధ్యులు, మండల బాధ్యులు తీగల యాదయ్య,మోపూరి భద్రారెడ్డి, వలిశెట్టి సత్యం అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## 16 వ తేదీన పెద్దపల్లికి మంత్రుల రాక...



సభ ఏర్పాట్లను పర్యిలించిన ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, జిల్లా ప్రజా ప్రతినిధులు మరియు ఇతర నాయకులు ముఖ్య అతిధులుగా విచ్చేస్తున్న సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.





జిల్లా కలెక్టర్ బియం సంతోష్ కి వినతిపత్రం అందజేసిన,-నడిగడ్డ జర్నలిస్టు సేవా సమితి అధ్యక్షుడు వీరన్న, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 13( ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నడిగడ్డ జర్నలిస్టు సేవా సమితి అధ్యక్షుడు తెలుగు వీరన్న ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్ కి సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి మీ ఫైల్ సి సి ఎల్ ఏ నుండి వచ్చిన తర్వాత ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ జర్నలిస్టు సేవా సమితి అధ్యక్షుడు తెలుగు వీరన్న, సభ్యులు బికే. సురేష్ , వీరేశ్,సతీష్, అమర్, రాజు, శ్యామ్, తులసి రామ్, ముని స్వామి, రామకృష్ణ, శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనులకు అండ ఈ ప్రజాప్రభుత్వం-కేతిడి వీరారెడ్డి .

వరంగల్ జిల్లా - చెన్నారావుపేట మండలం ప్రతినిధి, ప్రజా గొంతుక న్యూస్, 14 జులై 2025.పల్లెలలో ఇందిరమ్మ ఇంటి సంబరాలు హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు... పేదోడి కళని నేడు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ సంబరాలు జరుగుతున్నాయని నర్సంపేట నియోజకవర్గ నాయకులు మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అన్నారు.ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ మండలంలోని ఝల్లి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ లబ్ధిదారులు బోడ మోతిలాల్ కి ఈ రోజు ఇందిరమ్మ గృహ నిర్మాణ కొరకు ప్రొసీడింగ్ కాపీ ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ....ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేద వాడికి అందించాలనే సంకల్పంతో ఉందని వారు అన్నారు.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సహకారంతో నియోజకవర్గం లోని గ్రామాలలో, తండా లలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ సంక్షేమ ఫలాలు అందుతాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బాధవత్ బాలు నాయక్,అంబాల రవి,పులిశెరు జంపయ్య, బోడ కిషన్, జరుపుల ప్రవీణ్, మెండే విజేందర్, అంబాల రంజిత్ కూమార్, మొహమ్మద్ ఆసిఫ్,మహేందర్, కృష్ణ,తుమ్మేటి మధు మరియు తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి యాల్ల అమర్ నాథ్ రెడ్డి.

గొల్లపెల్లి 14 జులై ప్రజా గొంతుక (గాజుల ప్రభాకర్)





2025 పీ ఆర్ టీ యు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం చిల్వాకోడూరు గ్రామం ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్ నాథ్ రెడ్డి.ఈ సందర్భంగా పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీ ఆర్ టీ యు సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలియజేశారు.భవిష్యత్తులో అన్ని రకాల జిపిఎఫ్, సరెండర్ , టి ఎస్ జి ఎల్ ఐ. పెండింగ్ బిల్లులు చెల్లించడానికి సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసిందన్నారు. అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు వర్తించేటట్లు త్వరలో ఉత్తర్వులు విడుదలవుతాయని అన్నారు. 2024 సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంఘం ప్రాతినిధ్య%వా% చేసిందన్నారు . 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు అక్టోబర్ 10వ తేదీ నుంచి వేతనాలు చెల్లించే విధంగా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో పీ ఆర్ టీ యు సంఘ ప్రాతినిధ్యం మేరకు ఉత్తర్వులు విడుదల కావడం జరిగిందన్నారు . ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ కు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వ నిబంధన మేరకు జీవో.25,11 లకు అనుగుణంగా సర్దుబాటు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పాఠశాల విద్యా సంచాలకులకు ప్రాతినిధ్య చేసిందన్నారు.. బదిలీలతో కూడిన పదోన్నతులకు పీ ఆర్ టీ యు సంఘం కట్టుబడి ఉందని త్వరలోనే ఉత్తర్వులు విడుదల చేయడానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు అందించాలి. కేజీబీవీ టీచర్లకు ఆప్షనల్ హాలిడేస్ వాడుకునెలా ఉత్తర్వులు ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీ యు గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్., రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చెన్న కరుణాకర్, సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రశాంతి, జిల్లా కార్యదర్శి నరేందర్ లక్ష్మణ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల రాలేదని పురుగుల మందు డబ్బా తీసుకొని నిరసన.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల చిన్న మల్లయ్య తండ్రి రామయ్య లెంకలపల్లి గ్రామపంచాయతీలో జిపి వర్కర్ గా పని చేస్తున్నాడు. నాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని పురుగుల మందు డబ్బాతో రోడ్డుపై నేను మందు త్రాగి చనిపోతానని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. నేను గ్రామపంచాయతీ జిపి లో పనిచేసే జీవన ఉపాధిని కొనసాగిస్తున్నాను .నాకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు కావున నాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరుచున్నాను. ఇరువైపులా ఉన్న వాహనాలను నిలిపివేయడంతో పోలీస్ సిబ్బందికి తెలియపరచగా,మర్రిగూడ మండల పోలీసులు లెంకలపల్లి గ్రామానికి చేరుకొని అతని సమ్మాయించి ఇరువైపులా ఉన్న వాహనాలను పోలీస్ సిబ్బంది వాహనాదారులను పంపించడం జరిగింది.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం చిన్ననాటి కాలంలో వారితో పాటు చదువుకున్న మిత్రుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి విద్యార్థులు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో వారితోపాటు విద్యను అభ్యసించిన రాపర్తి రాజు ఇటీవల ఓదెల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అప్పట్లో రాజు తో చదువుకున్న మిత్రులందరూ కలిసి ఆర్థిక సాయం రాజు కుమారులు కి పేరు మీద ఉన్నత చదువులు కొరకు రూ. 64,308 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి శ్రీనివాస్, జక్కు సురేష్,ఆరెల్లి మహేందర్, ఆరెల్లి సంతోష్, గుండ్లపల్లి శ్రీనివాస్ మేదుదుల రవీందర్,మధుకర్,ఎర్ర రాజు, మారం సుధాకర్, కె రమేష్ బలయ్య పాల్గొన్నారు

## రైతులు అవసరం మేరకు మాత్రమే ఎరువుల కొనుగోలు చేయాలి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడా ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 9400 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మనకు ఆగస్టు నెలలో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవుతుందని, ప్రస్తుతం మన దగ్గర ఉన్న యూరియా నిల్వలు ఆగస్టు మాసం వరకు సరిపోతాయని అన్నారు. ఆగస్టులో కూడా మనకి యూరియా సరఫరా ఉంటుందని, కాబట్టి రైతులు ఆందోళన చెంది యూరియాని ప్రస్తుతం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, .జిల్లాకి కావల్సిన యూరియాను జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి జిల్లాకు తెప్పించడం జరుగుతుందని అన్నారు. రైతులు ఆందోళన చెందకుండా ఉండాలని , ప్రస్తుతం యూరియా కొనుగోలు చేసి నిల్వ ఉంచడం వలన దానిలో ఉన్న నత్రజని ఆవిరి చెందుతుందని, ప్రస్తుత దోస్ కి అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాల్సిందిగా రైతులకు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## జూలై 17 వరకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు గడువు పొడగింపు

### - జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అందించనున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు గడువు జూలై 17 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సమస్త యాజమాన్యములలోని ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులకు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందుటకు గాను జూలై 17 లోపు ఆన్ లైన్ '%ట్టజా:://అఫ్ఱశీఖుశ్రీఞఖుతీఎరోమపవ్పవతీం.వంబమ్షఅశీఱ.వ్రశీజ.అఱ%' అనే వెబ్ సైట్ లో నమోదు చేసుకొని అట్టి (3) ప్రతిపాదనలను సంబంధిత ధృవపత్రాలతో జిల్లా విద్య శాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఎంపీ వద్దిరాజుతో కలిసి ముద్దుకు నివాళులర్పించిన సోమేష్ కుమార్

ప్రజా గొంతుక /బంజారాహిల్స్/ 14/07/2025ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్ పార్థివదేహాన్ని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. బంజారాహిల్స్ వెంకటరమణ కాలనీలోని నివాసంలో స్వర్గీయ వినోద్ భౌతికకాయాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి సోమేష్ కుమార్ తదితర ప్రముఖులు సందర్శించి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు,మౌనం పాటించారు.





### కాంగ్రెస్ నాయకుడు చిప్ప వెంకటేశ్వర్లు

## 50వ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు కొత్తవాడ ప్రాంత నివాసి చిప్ప వెంకటేశ్వర్లు 50వ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేసిన చిప్ప వెంకటేశ్వర్లు నేత దేశాయిపేట లోని ఇండియన్ డిస్పెన్ మిషన్ అనాథ ఆశ్రమంలో బాసాని కరుణాకర్ ఆధ్వర్యంలో చిప్ప వెంకటేశ్వర్లు పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం మరియు కేక్ కట్ చేసే కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...నా పుట్టినరోజు సందర్భంగా ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసి నన్ను ఆశీర్వదించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాసరి రాజశేఖర్,బొట్ల ప్రసాద్,బొట్ల సతీష్,క్యాతం శ్రీనివాస్,కుసుమ సతీష్,జన్ను రవి,జన్ను అనిల్ కుమార్,చాతర్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## పాలకులు మారినా మారని రైతుల కష్టాలు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామా పర్యటనకు వెళ్లిన లిభరేతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఃఃఃఃఃఃఃః గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ని ఆ గ్రామ రైతులు కలిసి వారికి ప్రతి సంవత్సరం ఎదురయ్యే అతి పెద్ద సమస్య గురించి తెలియజేశారు,వారి సమస్య తెలుసుకుని ఆ రైతులతో కలిసి సుద్దరేవుల కట్టు వాగును సందర్శించి,ఆ రైతుల సమస్యను అడగగా సుద్దారేవుల కట్టు వాగుపైన వంతెన నిర్మాణం లేక పాపయ్య పేట గ్రామం మరియు ఆ చుట్టూ 5 గ్రామా పంచాయితీల రైతులు సుద్దరేవుల కట్టు వాగు దాటి వ్యవసాయ పనులను చేసుకోవాలి వారి యొక్క వ్యవసాయ భూములు అన్ని సుమారు 600 ఎకరాలు వాగుకు అవతలి వైపు ఉన్నాయి,ఇక్కడ వంతెన నిర్మాణం లేక పోవడంతో పొలం పనుల కోసం వాగు దాటే క్రమంలో మృత్యువాత పడటం జరిగింది,అయినా అప్పటి పాలకులు స్పందించలేదు,ఇప్పటి పాలకులు కూడా పట్టించుకోలేదు అని రైతులు చెప్పడంతో వెంటనే ఆ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే అక్కడ వంతెన నిర్మాణం చెయ్యాలని కోరారు%ూ%వంతెన నిర్మాణం లేక ఆ రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని వెంటనే అక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఅర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఓదెల మండలం పొత్కపల్లి గ్రామానికి చెందిన ఆర్. తిరుపతి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ శివారులో ఉన్న చిన్న కుంట చెరువు శిఖం భూమి కొందరు గ్రామస్తులు కబ్జా చేసి వారి పేరు నమోదు చేసుకొని అక్రమంగా అమ్ముకుంటున్నారని, పందిళ్ళ శిఖం భూమి పరిశీలించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కాల్వ శ్రీరాంపూర్ కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండ గ్రామం మాజీ సర్పంచ్ %ఃఠ% గ్రామస్తులు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుల జాబితా విడుదల చేయలేదని, గ్రామానికి సంబంధించిన అర్హుల జాబితా విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి గ్రామానికి చెందిన జి. సదయ్య తాను దివ్యాంగుడినని తనకు గతంలో అంత్యోదయ బియ్యం కార్డు ఉండేదని 30 కోట్ల బియ్యం వచ్చేదని ప్రస్తుతం రావడం లేదని, తనకు 30 కేజీల అంజి ఉదయ కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ వెంటనే 6 వేల రూపాయలు ఇవ్వాలి.



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:స్థానిక కేంద్రంలోనిసూర్యాపేట జీవీ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల జిల్లా సదస్సు చింత సతీష్ వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుల అధ్యక్షతన జరిగింది .ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్చార్జి గద్దల భూపాల్ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ సంయుక్తంగా మాట్లాడుతూ మహా జననేత మానవతా ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో గత 30 ఏళ్ల సామాజిక ఉద్యమంలో భాగంగా వృద్ధులు వితంతువులు, వికలాంగులు ఒంటరి మహిళల పెన్షన్ల కోసం ఉద్యమిస్తూ గతంలో 50 రూపాయల పెన్షన్ నుంచి నేడు 2000, 4000 భవిష్యత్తులో గౌరవ రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో చేయూత పెన్షన్ల పెంపు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ టి ఆర్ వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నయీమ్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ కనుకుంట్ల వెంకన్న మాదిగ, ఎం ఇ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్ మాదిగ, జాతీయ నాయకులు కర్ల విజయరావు, రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలతచౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి జహీర్ బాబా, జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, పెద్ద సోమయ్య, గుండు శ్రీనివాస్, నూకపంగు గురవయ్య, ఇంద్రాల పిచ్చయ్య,కర్నాటిజయకృష్ణ ,చిక్కపతి ,గిరి ,చిక్కపతి బోలికొండ వెంకన్న ,దున్నపోతుల కార్తీక్ , సపవత్సుసాగర్, రూపా రాణి చింత సైదమ్మ యశోద రేణుక, దారమళ్ళ నగేష్, కొప్పుల కళింగ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మి చిత్ర పటానికి నివాళులు అర్పించి పరామర్శించిన శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో మెపా రాష్ట్ర కార్యదర్శి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్ మాతృమూర్తి దండు లక్ష్మి ఇటీవల కాలంలో గుండె పోటుతో మరణించగా 9వ రోజు కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లక్ష్మి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం దుగ్గొండి మండల నాయకులు కదారి సురేష్ యాదవ్, సంకటి శ్రీనివాస్ గౌడ్, కొలిపాక సుధాకర్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు బైరబోయిన బలేష్ ముదిరాజ్, కొమ్ము సదానందం ముదిరాజ్, తిమ్మంపేట గ్రామ కుల పెద్దమనిషి దండు రవి ముదిరాజ్, మత్స్యశాఖ అధ్యక్షులు దండు నరసయ్య ముదిరాజ్, కార్యదర్శి దండు రాజు ముదిరాజ్, డైరెక్టర్ దండు రాజు ముదిరాజ్, జెట్టబోయిన ప్రభాకర్, దండు రవి, దండు సారంగం, కుమార్ మేక నవీన్, నిరంజన్ అశోక్ నగర్ గ్రామ ముదిరాజ్ కుల పెద్దలు చెలకలపల్లి మహేందర్ ముదిరాజ్, సారంగం, గొర్రె రమేష్, వినయ్, ప్రభాకర్, రామచంద్రు, కార్తీక్ ముదిరాజులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఊరచెరవు హాలుగు మరమ్మత్తు కోసం
## ఓఅండ్ ఎం నిధులుమంజూరు:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలేమల్లయ్య) మర్రిగూడ: చండూరు మండలం ఉడతల పల్లి గ్రామంలో ఊర చెరువు మరమ్మతుల కోసం ఏడు లక్షల యాభై వేల రూపాయలు మంజూరి చేయించినందున , ఈ రోజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రణాళిక బద్ధంగా నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారము , మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె వెంకన్న, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సాగర్ రెడ్డి, మాజి సర్పంచ్ లు సాపిడి రాములు, మేకల వెంకట్, మాజీ ఎంపిటిసి ఇరిగి రాజు,మాజి ఉప సర్పంచ్ గంట తులశయ్య, చేపల సొసైటీ చైర్మన్ సిలుముల రమేష్, ఇందిరమ్మ కమిటి సభ్యులు బుసిపాక శంకర్, మెరుగు జానయ్య, ఇరిగేషన్ డి ఈ ఈ కాసిము, ఏ ఈ రఘు, పంచాయితీ కార్యదర్శి శంకర్ గ్రామస్థులు పాల్గొన్నారు.




## జోనల్ కార్యాలయంలో ప్రజావాణి....

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 14 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి జోన్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా , పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 19 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 4, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 7, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 3 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 5 వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.



## ఎమ్మెల్యే గాంధీని కలిసిన శేరిలింగంపల్లి నూతన
## నాయి బ్రాహ్మణ సభ్యులు

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 14 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సేవా సంఘంకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే గాంధీ సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రెసిడెంట్లు సాయిలు నాయి, సురేష్ నాయి ,ఉపాధ్యక్షులు పరుశురాం నాయి, జనరల్ సెక్రెటరీ రవీందర్ నాయి, ట్రెజరర్ శేఖర్, కార్యవర్గ సభ్యులు కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# బీసీల ధర్నాకు తరలిరండి...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం నేడు 10:00 గంటలకు ఇందిరా పార్క్, హైదరాబాద్ వద్ద బీసీ లతో పెద్ద ఎత్తున జరగనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి పీరోజ్ పిలుపునిచ్చారు. ధర్నాకు బచ్చన్నపేట మండలం నుండి బిసి ప్రజాప్రతినిధులైనమాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు,మాజీప్రజాప్రతినిదులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా విజయవంతం చేయగలరని కోరారు.

# ఘనంగా ముగిసిన ఓదెల పెద్దపట్నం మహోత్సవాలు...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఉగాది పర్వదినం నాడు ప్రారంభమైన మల్లన్న జాతర, సోమవారం తెల్లవారుజామున జరిగిన స్వామి వారి బ్రహ్మోత్సవాలతో ముగిసాయి, బ్రహ్మోత్సవాలకు పెద్దపట్నం, అగ్నిగుండం చివరి అంకం కావడంతో ఆలయం పరిసరాలు శివనామ స్మరణతో మార్మోగాయి.. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు. ఒగ్గు పూజారులు పెద్ద పట్నం వేసి, స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచీ ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగ్నిగుండ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తుల రద్దీకి తగిన ఏర్పాట్లు ఆలయ ఈవో చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఐ దీకొండ రమేష్, ఆలయ అధికారులు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెళ్లికి పుస్తే మట్టెలు కానుకగా
## అందించిన వాస్విక్ ఫౌండేషన్

ప్రజా గొంతుక/జనగాంవివాహం జరుపుకుంటున్న జనగామ జిల్లా,హనుమంతాపూర్ గ్రామానికి చెందిన కీ!! శే!! రాజ మణి - ఉప్పలయ్య గారి కనిష్ట పుత్రిక కు మేనమామ స్థానంలో పుస్తే మట్టెలు ఇచ్చిన వాస్విక్ ఫౌండేషన్.తల్లి దండ్రులు ఇరువురు లేని పక్షంలో బంధువులు అందరూ కలిసి పెళ్లి చేస్తున్న తరుణంలో ఫౌండేషన్ నుండి ఏదైనా సాయం చేయమని అమ్మాయి తరపున అరుణ్ కుమార్ గారు సహకారం కోరగా దానికి స్పందించిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ , వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మహేందర్ వర్మ, కొంపెల్లి రామచంద్రయ్య సమక్షంలో వివాహ వేదికపై పెళ్లి కూతురికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అరుణ్, క్రాంతి, కార్తీక్, ఆదాము తదితరులు పాల్గొన్నారు.పెళ్ళికూతురు మరియు తన తరపు బంధువులు అందరూ అడగగానే సాయం అందించిన వాస్విక్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎల్లప్పుడూ సమాజ సేవా కార్యక్రమాలలో తమ వంతు సాయం అందిస్తామని అన్నారు








## అరెల్లి శంకరయ్య పెద్దకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజ్జన్న

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం శానగొండ గ్రామంలో తన డ్రైవర్ శివాజీ తండ్రి అరెల్లి శంకరయ్య పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.